ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్ళపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

డ్రోన్ పోలీస్



డ్రోన్.. ఇక పోలీసు శాఖలోనూ భాగంకానుంది. ఇప్పటికే ఎన్నో రంగాల్లో వినియోగిస్తున్న డ్రోన్ టెక్నాలజీని.. భద్రత, ప్రమాదాల నివారణకూ ఉపయోగించుకోనున్నారు. పోలీస్ వెళ్లలేని చోటికి డ్రోన్‌ను పంపనున్నారు. ఇందులోని కెమెరాల ద్వారా నిఘా పెట్టి.. పర్యవేక్షించి.. చర్యలు చేపట్టనున్నారు. దీనికిగాను ప్రయోగాత్మక పరిశీలన మొదలైంది.

- తిరుపతి(నేరవిభాగం), ఆంధ్రజ్యోతి

- శాంతి భద్రతలు, ట్రాఫిక్, వాహనాల వేగం నియంత్రణ, వీఐపీల భద్రతకు వాడకం

చాలీచాలని సిబ్బంది, పెరుగుతున్న నేరాలు, శాంతి భద్రతల కట్టడి పోలీసులకు సవాల్‌గా మారుతున్న నేపథ్యంలో డ్రోన్ల వినియోగంతో సెక్యూరిటీ వ్యవస్థను మెరుగుపరచడానికి చర్యలు చేపడుతున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనకు తిరుపతి నుంచే శ్రీకారం చుట్టాలని భావించారు. ప్రాథమికంగా పాకాల సర్కిల్‌లో బుధవారం సీఐ మద్దయ్యాచారి ఆధ్వర్యంలో నేషనల్ హైవేలో డ్రోన్లు వినియోగించి వాహనాల వేగం నియంత్రించడం, వాహనం అధిక లోడుతో ఏమైనా వస్తోందా అనే విషయాలను గుర్తించారు. ప్రయోగాత్మకంగా పరిశీలించి.. ఆ తర్వాత జిల్లా అంతటా వినియోగించాలనే ఆలోచనతో ఉన్నారు. ప్రధానంగా తిరుపతి, తిరుమల సబ్ డివిజన్ల పరిధిలో నిత్యం వీఐపీల తాకిడి ఉంటుంది. వీరి భద్రత పరంగా ప్రత్యేక నిఘా ఉంచడానికి సిబ్బంది చాలకపోవడంతో డ్రోన్లు వినియోగించి భద్రతా వ్యవస్థను మెరుగుపరచాలనే ఆలోచనతో అధికారులు ఉన్నారు. మరోవైపు నాయుడుపేట- పూతలపట్టు జాతీయ రహదారి, తిరుపతి-మదనపల్లె జాతీయ రహదారిలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున ఆ రహదారుల్లోని ప్రధాన కూడళ్లు, నేరో పాయింట్లు, మలుపులు, కిలోమీటర్ల దూరం నేరుగా వున్న రోడ్లలో డ్రోన్లు వినియోగించి ఎక్కడో ఒక చోట కూర్చుని డిజిటల్ వ్యవస్థ ద్వారా వీక్షించి తద్వారా అవసరమైన నివారణ చర్యలు తీసుకోవడానికి వీలుగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అంతే కాకుండా శేషాచలం అడవులు నుంచి అత్యధికంగా ఎర్రచందనం అక్రమ రవాణా అవుతోంది. దీంతో అటవీ ప్రాంతాల్లో డ్రోన్లు పంపి స్మగ్లర్లు ఎక్కడున్నారు? ఎక్కడెక్కడ ఎర్రచందనం వృక్షాలు వున్నాయి? మానవ సంపద అక్రమంగా తరలి పోకుండా కొన్ని కిలోమీటర్ల దూరంలో నుంచి వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో పాటు ఏకాంత కాలనీలు, శివారు ప్రాంతాలు, మాస్ ఏరియాలు, రౌడీయిజం, గూండాయిజం ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో వీటిని వినియోగించి కొంతవరకు అదుపు చేయడానికి అవకాశం ఉంటుందని ఓ అధికారి చెప్పారు. అసాంఘిక శక్తుల కదలికలు, గంజాయి విక్రయాలు, వినియోగం, రవాణా, రౌడీలు, కేడీలపై ఎప్పటికప్పుడు నిఘా వుంచడానికి ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న క్రమంలో డ్రోన్ల ద్వారా తెలుసుకోవడానికి ఉన్న సాధ్యా సాధ్యాలను పరిశీలిస్తున్నారు. తిరుపతి లాంటి నగరంలో ట్రాఫిక్ స్తంభించినప్పుడు, అడ్డదిడ్డంగా వాహనాలు ఆపడం, నడి రోడ్లపై వాహనాలు ఆపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం వంటి పనులు చేసే వారిని డ్రోన్ల ద్వారా వీడియోలు చిత్రీకరించి.. సంబంధిత పోలీసు సిబ్బందికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేయడం ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరం ఉంటుంది. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను డ్రోన్ ద్వారా రోడ్లను చిత్రీకరించి అక్కడ ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించుకునే వెసులుబాటు వుంటుంది.

ప్రతి సబ్ డివిజన్‌కు ఒక డ్రోన్

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి సబ్ డివిజన్‌కు ఒక డ్రోన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డ్రోన్ల ద్వారా దాదాపు మూడు కిలోమీటర్ల రేడియస్‌తో దాదాపు 300 అడుగుల ఎత్తు వరకు మాత్రమే ఎగిరి వీడియోగ్రఫీ చేస్తాయి. వాటి కంటే ఎక్కువ శక్తిమంతమైన డ్రోన్లు తెప్పించడానికి అధికారులు ఆలోచిస్తున్నారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. వీలైనంత త్వరగా డ్రోన్లు తెప్పించే ప్రయత్నంలో అధికారులు వున్నారు.



నేంద్రగుంట వద్ద డ్రోన్‌తో వాహనాల వేగాన్ని పరిశీలిస్తున్న సీఐ మద్దయ్యాచారి



పుష్పయాగానికి అంకురార్పణ

తిరుమల, నవంబరు8(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం నిర్వహించే పుష్పయాగానికి శుక్రవారం రాత్రి అంకురార్పణ జరిగింది. ఉదయం మూలవిరాట్టు ఎదురుగా ఆచార్య రుత్విక్‌వరణం నిర్వహించారు. అర్చకులకు విధుల కేటాయింపునే రుత్విక్‌వరణం అంటారు. ఇందులో వైదిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఒక్కొక్కరికి ఒక్కో బాధ్యతను అప్పగిస్తారు. సాక్షాత్తు శ్రీవారి ఆజ్ఞ మేరకు విధులు పొందినట్టు అర్చకులు భావిస్తారు. ఇందులో భాగంగానే సాయంత్రం శ్రీవారి సేనాధిపతి విష్వక్సేనుడిని ఆలయం నుంచి వసంత మండపానికి వేంచేపు చేశారు. అక్కడ మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహించి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలోని యాగశాలలో అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం సహస్రదీపాలంకారసేవను టీటీడీ రద్దు చేసింది.

16 రకాల పుష్పాలతో నేడు అభిషేకం

పుష్పయాగంలో భాగంగా శనివారం శ్రీవారి ఆలయంలో రెండో అర్చన, రెండో గంట, నైవేద్యం తర్వాత ఉదయం 9 నుంచి 11 గంటల వరకు ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పుష్పాలు, పత్రాలతో పుష్పయాగాన్ని నిర్వహిస్తారు. దీనికోసం టీటీడీ ఉద్యానవనం విభాగం 16 రకాల పుష్పాలు, ఆరు రకాల పత్రాలను సిద్ధం చేసింది. పుష్పార్చనకు, అలంకరణలకు దాదాపు 8 టన్నుల పుష్పాలను సిద్ధంగా ఉంచారు.





ద్వారకానాథరెడ్డి - హేమాంజి

ఎస్వీ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, అధ్యాపకుడికి రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డులు

తిరుపతి(విద్య), నవంబరు 8(ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని ఎస్వీ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.ద్వారకానాథరెడ్డి, కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ సీనియర్ లెక్చరర్ డాక్టర్ జి.హేమాంజి రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. ఏటా రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్యకు సంబంధించి ఉత్తమ ప్రిన్సిపాల్, విభాగాధిపతి, సీనియర్ అధ్యాపకులు, అధ్యాపకుల విభాగాల్లో ఉత్తమ అధ్యాపకులను ఎంపికచేసి సత్కరిస్తుంది. 2023-24 సంవత్సరానికి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా వై.ద్వారకనాథరెడ్డి, సీనియర్ అధ్యాపకుల విభాగంలో డాక్టరు జి.హేమాంజి ఎంపికయ్యారు. ఈనెల 11వ తేదీన విజయవాడలో వీరు అవార్డులను అందుకోనున్నారు. అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు వారిని అభినందించారు.



యువతరంగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

క్రీడా సాంస్కృతిక రంగాల్లోనూ విద్యార్థులు రాణించాలి

- 'యువ తరంగ్' ప్రారంభోత్సవంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రీడా సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. తిరుపతిలోని ఎస్వీయూలో శుక్రవారం ఆయన 'యువ తరంగ్-2024' కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. యువత కళాభిరుచిని పెంచుకోవడం ద్వారా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు 20 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. క్రీడా సాంస్కృతిక రంగాల్లో రాణించే వారికి విద్య, ఉద్యోగాల్లోనూ ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. ప్రాథమిక దశ నుంచే క్రీడా, సాంస్కృతిక అంశాల పట్ల ఆసక్తి పెంపొందిస్తే మంచి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, విలువలతో కూడిన జీవన విధానాన్ని అలవరుచుకునే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ ఇన్‌చార్జి వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, కల్చరల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ చౌదరి, ఈసీడీసీ డీన్ ప్రొఫెసర్ చెంద్రాయుడు, ప్రిన్సిపాళ్లు నరసయ్య (కామర్స్), రామకృష్ణారెడ్డి (సైన్స్), అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కళ్యాణ్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ యాదవ్, విద్యార్థులు, ఉద్యోగులు, కళాకారులు పాల్గొన్నారు.

ఒకటో సారి..!

- శ్రీధనమల్లిలో బెల్టుషాపు నిర్వహణకు వేలం పాట
- గ్రామ పెద్దల నిర్వాకంపై సోషల్ మీడియాలో వైరల్ చేసిన యువత



శ్రీధనమల్లిలో గురువారం రాత్రి వేలం పాటల నిర్వహణలో గ్రామ పెద్దలు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎక్సైజ్ సిఐ సురేంద్రబాబు

దొరవారిసత్రం, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): దొరవారిసత్రం మండలం శ్రీధనమల్లి గ్రామంలో మద్యం బెల్టుషాపు నిర్వహణకు గురువారం రాత్రి వేలం పాట నిర్వహించారు. ఇప్పటికే ఆ గ్రామంలో ఇద్దరు చిల్లర దుకాణదారులు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఒక్కరే బెల్టుషాపు నిర్వహించాలని అధికార పార్టీకి చెందిన ఆ గ్రామ పెద్దలు కొందరు వేలం పాట పెట్టారు. గ్రామస్తుల సమక్షంలో నిర్వహించిన ఈ వేలం పాటలో రూ.1.6 లక్షలను గ్రామానికి చెల్లించి ఒక్కరే బెల్టుషాపు నిర్వహించుకునేలా గ్రామంలో పెద్దలు వేలం పాట ద్వారా నిర్ణయించారు. గ్రామంలో బెల్టుషాపే ఉండకూడదని భావించిన కొంత మంది యువత గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన వేలం పాట నిర్వాహకాన్ని తమ సెల్ ఫోన్లలో చిత్రీకరించి శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. బెల్టు షాపు కోసం వేలం పాట వైరల్ కావడంతో సూళ్లూరుపేట ఎక్సైజ్ సీఐ సురేంద్రబాబు తమ సిబ్బందితో గ్రామంలోకి వెళ్ళి బెల్టుషాపు నిర్వహిస్తే నిర్వాహకుడిమీదే కాకుండా వేలం పాట నిర్వహించిన గ్రామ పెద్దలపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బెల్టు షాపు ఎటువంటి పరిస్థితిలో నిర్వహించరాదని గ్రామస్తులకు తెలిపారు.

నేడు హౌసింగ్‌పై మంత్రి సమీక్ష

తిరుపతి(కలెక్టరేట్) నవంబరు8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శనివారం కలెక్టరేట్‌లో హౌసింగ్‌పై అధికారులతో సమీక్షిస్తారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులు హాజరు కానున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు చంద్రగిరి మండలం తొండవాడ లేఅవుట్‌ను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడతారు. రాత్రి తిరుమలకు చేరుకుని, బస చేస్తారు. ఆదివారం ఉదయం స్వామి వారిని దర్శించుకుని విజయవాడకు రోడ్డు మార్గాన వెళతారు.

ఉచిత డీఎస్సీ శిక్షణ ఎంపికకు పరీక్ష వాయిదా

తిరుపతి(కలెక్టరేట్), నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఉచిత డీఎస్సీ శిక్షణ నిమిత్తం ఎస్సీ ఎస్టీ అభ్యర్థుల ఎంపిక కోసం ఆదివారం నిర్వహించనున్న కంప్యూటర్ పరీక్ష వాయిదా వేస్తున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి చెన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు, కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాల్లో శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

శిల్పారామం ఘటనలో గాయపడ్డ మరో మహిళ మృతి



గౌతమి (ఫైల్ ఫొటో)

తిరుచానూరు/కేవీబీపురం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం క్రాస్‌వీల్ బాక్సు విరిగి పడటంతో గాయపడ్డ గౌతమి (18) శుక్రవారం మృతిచెందారు. అదే బాక్సులో కూర్చుని ఉన్న తిరుపతిలోని సుబ్బారెడ్డి నగర్‌కు చెందిన లోకేశ్వరి ఘటనా స్థలంలోనే మృతిచెందిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన గౌతమి ఆరురోజులుగా ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు తిరుచానూరు సీఐ సునీల్‌కుమార్ తెలిపారు. గౌతమి మృతదేహానికి రుయా మార్చురీలో శవ పంచనామా నిర్వహించి కుటుంబసభ్యులకు అందజేశారు. అనంతరం ఆమె మృతదేహాన్ని వీరి స్వగ్రామమైన కేవీబీపురం మండలం పెరిందేశానికి తీసుకొచ్చారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గ్రామానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు. ప్రభుత్వం నుంచి రూ.5్5వేల చెక్కును మృతురాలి కుటుంబీకులకు అందజేశారు. కాగా, క్రాస్‌వీల్ ఘటనపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. శిల్పారామం సంస్థల సీఈవో స్వామినాయుడు తిరుపతికి చేరుకుని పూర్తి విచారణ చేసి సమగ్ర నివేదికను రాష్ట్రప్రభుత్వానికి అందజేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై కాంట్రాక్టర్ ప్రభాకర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తూపిలిపాళెంలో ఎన్ఐవోటీ పరిశోధన కేంద్రం



తూపిలిపాళెం వాగురు వద్ద శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న రవిచంద్రన్

వాకాడు, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): వాకాడు మండలంలోని తూపిలిపాళెం వాగురు వద్ద సముద్ర జలాలపై పరిశోధన కోసం ప్యాలెస్ వాటర్ ట్రీట్‌మెంట్, ఫెసిలిటీ సెంటర్‌కు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ ఎస్ సైన్సెస్ సెక్రటరీ రవిచంద్రన్ మాట్లాడుతూ సముద్రంలోని బ్యాక్టీరియాలపై పరిశోధన కోసం ఆధునీక టెక్నాలజీలతో ఎన్ఐవోటీ ల్యాబ్‌ను ప్రారంభించామని, ఇక్కడ మైక్రో బయాలక్ కల్చర్‌పై పరిశోధన జరుగుతుందన్నారు. తమిళనాడు కేంద్రంగా ఉన్న ఎన్ఐవోటీ ప్రధాన కార్యాలయం నుంచి ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తామని వెల్లడించారు. భూకంపం, సునామీ, తుఫాన్ వంటి ప్రకృతి విపత్తులను ముందుగానే ఈ కేంద్రం పసిగడుతుందని, తద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి వీలుంటుందన్నారు.సముద్రంలో దొరికే ఖనిజాలు, కణజాలు తదితర అంశాలపై ఎన్ఐవోటీ పరిశోధన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ రామకృష్ణ, ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్, చీఫ్ ఇంజనీర్ ఎం.వెంకటేశ్వర్లు, డీప్ ఓషన్ మిషన్ డైరెక్టర్ ఎం. రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

చిట్టేడులో మైక్రోబియల్ కేంద్రానికి శంకుస్థాపన

కోట, ఆంధ్రజ్యోతి: కోట మండలం చిట్టేడులో మైక్రోబియల్ కేంద్రానికి కేంద్ర పృథ్వీ విజ్ఞానమంత్రిత్వశాఖ కార్యదర్శి డాక్టర్ ఎం.రవిచంద్రన్ శుక్రవారం భూమిపూజ చేశారు. రూ.17 కోట్లతో సముద్ర మైక్రోబియల్ రిపోచిటరి కేంద్రాన్ని నిర్మించనున్నారు. దీని ద్వారా సముద్రంలో చేపలు, రొయ్యలు, జలచరాలతో పాటు మత్స్యకారులకు ఎలాంటి జల, వాయు, కాలుష్యం లేకుండా జలశుద్ధి చేస్తారని అధికారులు తెలిపారు. దీంతో మత్స్యకారులకు, చేపలకు ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా చూడవచ్చన్నారు. ఎన్ఐవోటీ పీఆర్‌వోలు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

SUPER HIT..



శ్రీరామ	-	కర్నూలు
ఉదయ్ టాకీస్	-	మాధవరం
మునిస్వామి టాకీస్	-	నందవరం
చాంద్	-	ప్రొద్దుటూరు
మురుగన్	-	కుప్పం
పద్మశ్రీ	-	పలమనేరు
తాహెర్	-	కడప
మినీ సిద్ధార్థ	-	మదనపల్లి
సిద్ధార్థ	-	ధర్మవరం
శ్రీరామ సినీ కాంప్లెక్స్	-	నంద్యాల

Contact : 95500 90325

డిప్యూటీ సీఎంపై సోషల్ మీడియాలో పోస్ట్

- వైసీపీ సానుభూతి పరుడి అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), నవంబరు 8(ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాను వేదికగా చేసుకుని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వైసీపీ సానుభూతిపరుడు హరీశ్వరరెడ్డిని తిరుపతి ఈస్ట్ పోలీసులు శుక్రవారం సాయంత్రం అరెస్టు చేశారు. ఈస్ట్ సీఐ రామకృష్ణ తెలిపిన ప్రకారం.. ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన హరీశ్వరరెడ్డి హైదరాబాదులో ఉంటున్నాడు. కొద్ది రోజులుగా ప్రభుత్వానికి, అటు పవన్ కల్యాణ్, ఆయన కుటుంబ సభ్యులకు వ్యతిరేకంగా ఒక మహిళ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఇతడు సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నాడు. దీనిపై తిరుపతి జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈస్ట్ సీఐ రామకృష్ణ కేసు నమోదు చేశారు. హరీశ్వరరెడ్డిని ఈస్ట్ పోలీసులు అరెస్టు చేశారు. ఇతడి వెనుక ఉన్న మరికొంతమందిని త్వరలో అరెస్టు చేస్తామని సీఐ రామకృష్ణ చెప్పారు.

గజలక్ష్మి నమోస్తుతే



తిరుచానూరు, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): తిరుచా నూరులో కొలువైన శ్రీవారి దేవేరి, సిరులతల్లి పద్మావతి దేవికి శుక్రవారం రాత్రి తిరువమాడ వీధుల్లో అత్యంత వేడుకగా గజవాహన సేవ జరిగింది. అమ్మవారి జన్మనక్షత్రం ఉత్తరాషాఢను పురస్కరించుకుని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి మూలమూర్తికి అభిషేకం నేత్రపర్వంగా అర్చకులు నిర్వహించారు. మధ్యాహ్నం కేటీ మండపంలో అమ్మవారి ఉత్సవమూర్తికి తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. సాయంత్రం సర్వఅలంకార శోభితురాలైన పద్మావతిదేవి తనకు ప్రీతిపాత్రమైన గజరాజుపై కొలువుదీరి తిరుమాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏవీఎస్వో సతీష్‌కుమార్, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ రమేష్ ప్రసన్నకుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సుభాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



భాకరాపేట, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): పౌష్టి కాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చిన్న గొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ నాగరాణి అన్నారు. భాకరాపేట పీహెచ్‌సీ వైద్య బృందం ద్వారా జూనియర్ కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి ఆలోచలతో విద్యపై దృష్టి పెడతారన్నారు. ఉన్నతమైన ఆలోచనలతో అనుకున్న లక్ష్యాలను సాధిస్తారన్నారు. విద్యార్థులకు బ్లడ్ గ్రూప్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో రవీంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పనబాక లక్ష్మికి సత్కారం



తిరుమల, నవంబరు8(ఆంధ్రజ్యోతి): టీటీడీ బోర్డు సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన పనబాక లక్ష్మికి టీడీపీ నేతలు శుభకాంక్షలు తెలిపి సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నాయకులు నరసింహయాదవ్, శ్రీధర్‌వర్మతో పాటు తిరుమల నేతలు కేశవులు, రాజుయాదవ్, పవన్, వెంకటస్వామి తదితరులు ప్రమాణస్వీకారం అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన పనబాక లక్ష్మిని కలిసి పట్టువస్త్రాలతో సత్కరించారు. శ్రీవారి చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఛైర్మన్ కార్యాలయాన్ని ప్రారంభించిన బీఆర్ నాయుడు



తిరుమల, నవంబరు8(ఆంధ్రజ్యోతి): తిరుమలలో టీటీడీ ఛైర్మన్ కార్యాలయాన్ని శుక్రవారం ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు. సన్నిధానం విశ్రాంతి భవనాల్లో ఈకార్యాలయాన్ని ఏర్పాటు చేసి శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఛైర్మన్ బీఆర్ నాయుడు పూజలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం కార్యాలయ కార్యాకలాపాలపై సిబ్బందికి ఛైర్మన్ కొన్ని సూచనలు చేశారు. కాగా టీటీడీ బోర్డు సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన సుచిత్ర ఎల్లా, భానుప్రకాష్‌రెడ్డి, సౌరభ్ భోరా ఛైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.

సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి



తిరుపతి, నవంబరు8 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని ఆ పార్టీ సీనియర్ నేతలు పనబాక లక్ష్మి, సుగుణమ్మలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నివాసంలో సభ్యత్వ నమోదుపై పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీటీడీ పాలకమండలి సభ్యురాలు పనబాక లక్ష్మి మాట్లాడుతూ డివిజన్ నాయకులు, కార్యకర్తలు రోజుకు గంటపాటు సభ్యత్వ నమోదు కోసం వెచ్చిస్తే, లక్ష్యం నెరవేరుతుందన్నారు. అనంతరం టీటీడీ పాలకమండలి సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన పనబాక లక్ష్మిని మహిళా నేతలు సన్మానించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు తనను గుర్తించి టీటీడీ బోర్డులో అవకాశం కల్పించారని తెలిపారు. తిరుపతి ఎంపీగా రెండుసార్లు పోటీచేస్తే, నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారన్నారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు చిట్టిబాబు, నాయకులు ఆర్సీ మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, బుల్లెట్ రమణ, పుష్పావతి, బ్యాంకు శాంతమ్మ, కుమారమ్మ, ఊట్ల సురేంద్ర నాయుడు, మునిశేఖర్ రాయల్, ఆముదాల తులసీరాం, రుద్రకోటి సదాశివం, మునిరామయ్య, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు ఆహారం, దుస్తుల పంపిణీ



చంద్రగిరి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని శుక్రవారం చంద్రగిరిలోని అనాథలకు చంద్రగిరి వైసీపీ నాయకులు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆహారం, దుస్తులు పంపిణీ చేశారు. వైసీపీ నాయకులు నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

దొంగ ఓట్లను తొలగించాలి

- ఆర్డీవోకు సుధారెడ్డి విన్నపం



తిరుపతి(కలెక్టరేట్) నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ఓటర్ల జాబితాలోని దొంగ ఓట్లను తొలగించాలని టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి కోరారు. ఈ మేరకు ఆమె శుక్రవారం తిరుపతి ఆర్డీవో రామ్మోహన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దొంగ ఓట్లను సృష్టించారని, 2014 ఎన్నికల నుంచి చంద్రగిరి నియోజకవర్గ జాబితాలో మృతి చెందిన వారి పేర్లు, డబుల్ ఎంట్రీలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయమై ఎన్నికల కమిషన్లకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పలుమార్లు అధికారులను కలిసి ఆధారాలతో సహా తెలిపినా ఫలితం లేకపోయిందన్నారు. గ్రామాల్లో విడతల వారీగా ఓటర్ల జాబితాను పరిశీలించామని, ఆ వివరాలను ఆధారంగా చేసుకుని తప్పులు లేని జాబితాను రూపొందించాలని కోరారు.

ఎస్డీహెచ్ఆర్ విద్యార్థుల రక్తదానం



తిరుపతిరూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): న్యూబాలాజీ కాలనీలోని ఎస్డీహెచ్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు శుక్రవారం రక్తదానం చేశారు. కళాశాల ఛైర్మన్ డీఎస్ చక్రవర్తిరెడ్డి జన్మదినం సందర్భంగా రుయా ఆస్పత్రిలోని పేదలు, రోగులకు అన్నదానంతో పాటు రక్తదానం చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు కలసి కళాశాలలో భారీ కేక్ కట్‌చేసి, సంబరాలు చేశారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ ఉష పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న హరినాథరెడ్డి

తిరుపతి(ఆటోనగర్) నవంబరు8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు కూటమి నేతలు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి డిమాండు చేశారు. తిరుపతి బైరాగిపట్టెడలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం పార్టీ తిరుపతి జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదలకు 3 సెంట్లు, నగర పేదలకు 2 సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు. పేదల గృహ నిర్మాణాలకు సిమెంటు, ఇసుక, స్టీలు, కంకర ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు టిడ్కో ఇళ్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ హామీలు అమలు చేయని పక్షంలో ఈనెల 18 నుంచి సచివాలయాల ఎదుట ఆందోళనలు చేపడతామన్నారు. సమావేశంలో బి.చలపతి, సి.పెంచలయ్య, కె.రాధాకృష్ణ, ఎ.చిన్నిరాజు, సుధాకర్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

ఇద్దరు బైక్ దొంగల అరెస్టు

ఏడు మోటారు సైకిళ్ల స్వాధీనం

తిరుపతి(నేరవిభాగం), నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మోటారు సైకిళ్ల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరిని తిరుపతి క్రైం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. క్రైం డీఎస్పీ రమణకుమార్ వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా కలకడ మండలం బాటావారిపల్లికి చెందిన దేశాది మురళి, నెల్లూరు జిల్లా అల్లిమడుగుసంగంకు చెందిన తమ్మిశెట్టి మోహన్‌లు నెల్లూరు, కావలి, తిరుపతి, చిత్తూరు తదితర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడ్డారు. తిరుపతి అలిపిరి లింక్ బస్టాండు, ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్, విష్ణునివాసం తదితర ప్రాంతాల్లో ఎక్కువ చోరీలు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం తిరుపతి చింతలచేను వద్ద ఉన్నట్లు సమాచారం రావడంతో అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5 లక్షల విలువ చేసే ఏడు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

ఏపీబీ దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(ఆర్టీసీ), నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో ఆర్టీసీ కార్గో వ్యవస్థను మరింత విస్తరించేందుకు ఏపీబీ(ఆథరైజ్డ్ పార్సిల్ బుకింగ్ ఏజెంట్) దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కమర్షియల్ ఏటీఎం రామచంద్రనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగర పరిధిలో రూ.5వేలు, మండల పరిధిలో రూ.1000 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఆధార్, బ్యాంకు బుక్, దుకాణానికి సంబంధించిన ఫొటో, పాన్‌కార్డులను డిపో మేనేజర్లకు అందజేయాల్సి ఉంటుందని వివరించారు. వివరాలకు 7331147268, 9553855667లను సంప్రదించాలని కోరారు.

ఉచిత హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభం



ఉచిత హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

పాకాల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దామల చెరువు పంచాయతీ పత్తిపాటి వారిపల్లెలో మహాప్రస్థాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ కేర్ సెంటర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. భోజన శాల, రిహాబిలిటేషన్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. హెల్త్ ఏటీఎం మిషన్, ట్రయల్ రన్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా చంద్రగిరి నియోజక వర్గంలో మహాప్రస్థాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ సేవలు ప్రారంభించడం హర్షణీయమన్నారు. అనంతరం ఊటువంక గ్రామం రోడ్డు సమస్యను పరిశీలించారు. గ్రామస్తుల సౌకర్యం కోసం రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామన్నారు. గుంతగాదంకి గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు చేస్తామన్నారు. పాకాల పంచాయతీ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్మికుల సమస్యలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఇళ్లు లేని కార్మికులకు ఎన్టీఆర్ హౌసింగ్ ద్వారా ఇళ్లు కేటాయిస్తామన్నారు. అనంతరం సత్యమ్మ గుడి సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. వంటగది, మరుగుదొడ్లు, ప్రహరీ సమస్యలను పరిష్క రిస్తామన్నారు. పౌష్టికాహారాన్ని పిల్లలకు సక్రమంగా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవిలాల సంపును వినియోగంలోకి తీసుకురండి





సంపును పరిశీలిస్తున్న ఏఈ హిమంత్, సర్పంచ్ వెంకటరమణ, గదికి తాళం వేయని దృశ్యం

తిరుపతిరూరల్, నవంబరు8(ఆంధ్రజ్యోతి): తిరుపతిరూరల్ మండలం అవిలాలలోని వాటర్ సంపును వినియోగంలోకి తీసుకురావాలని అవిలాల గ్రామ సర్పంచ్ వెంకటరమణ కోరారు. అవిలాల లెక్కదాఖలా సర్వేనంబరు 20లో 2005లో ఎంఆర్‌పల్లె పంచాయతీ కోసం రక్షిత మంచినీటి పథకం కింద దాదాపు 2లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన పెద్ద వాటర్ సంప్ నిర్మించారు. అప్పట్లో స్వర్ణముఖి నదీతీరంలో బోర్లు వేసి పైపులైన్ల ద్వారా ఈ సంప్‌లోకి నీటిని చేర్చి..ఇక్కడి నుంచి పైపులైన్ల ద్వారా ఎంఆర్‌పల్లె పంచాయతీ ప్రజలకు నీరు సరఫరా చేసేవారు. కాలక్రమంలో ఎంఆర్‌పల్లె తిరుపతి నగరపాలక సంస్థలో విలీనం కావడంతో దీని అవసరం లేకుండా పోయింది. అప్పటి నుంచి దీన్ని అలాగే ఖాళీగా వదిలేశారు. ఈ సంపును అవిలాల చెరువు పోరంబోకుకి చెందిన దాదాపు 50 సెంట్ల స్థలంలో నిర్మించి చుట్టూ ప్రహరీ, గేట్.. పంప్ ఆపరేటర్ల కోసం ఓ గదిని కూడా నిర్మించారు. ప్రస్తుతం ఇది వినియోగంలో లేకపోవడంతో ప్రాంగణంలో ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. ప్రధానద్వారం వద్ద గేటుని తెరిచేసి ఉండడం, లోపల ఉన్న గదికి తాళం వేయకపోవడంతో పలువురు మద్యం, గంజాయి సేవిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఈ విషయమై గురువారం నిర్వహించిన రూరల్ మండల సర్వసభ్య సమావేశంలోనూ పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే నాని దృష్టికి తీసుకెళ్లారు. సంపును వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో శుక్రవారం అవిలాల గ్రామ సర్పంచ్ వెంకటరమణతో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హిమంత్ కలసి దీన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరమణ మీడియాతో మాట్లాడుతూ వేసవిలో తమ పంచాయతీలో తీవ్ర నీటి ఎద్దడి ఉంటుందని, దీన్ని గాంధీపురం, అవిలాల పంచాయతీలకు కేటాయించాలని కోరారు.

పాతకాల్వలో స్థల వివాదంపై రెవెన్యూ అధికారుల సర్వే



తిరుపతి రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ మండలం పేరూరు లెక్కదాఖల పాతకాల్వ గ్రామంలోని సర్వేనంబర్లు 197/1,2లలో నెలకొన్న స్థల వివాదంపై శుక్రవారం రూరల్ సీఐ సీహెచ్ గోవిందు సమక్షంలో మండల రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టారు. పాతకాల్వ గ్రామంలోని సర్వే నంబర్ 197/1లో 50సెంట్ల భూమిని కల్పన కొనుగోలు చేశారు. అయితే తనభూమిలోకి కొందరు దౌర్జన్యంగా ప్రవేశిస్తున్నారని ఎమ్మార్ పల్లె రూరల్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో సర్వే నంబర్లు 197/1,197/2 భూమికి సంబంధించిన హద్దులు నిర్ధారించాలని రూరల్ తహసీల్దార్‌కు సీఐ చిన్నగోవిందు లేఖ రాశారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు శుక్రవారం విలేజ్ సర్వేయర్లతో మండల సర్వేయర్ హేమకుమార్ కలసి వివాదంలోని పట్టాభూమిని సర్వే చేశారు. కల్పన నిర్మిస్తున్న ప్రహరీ ఆమెకు సంబంధంలేని సర్వేనంబరు 197/2లో ఉందని, ఈ స్థలం ఆమె కొనుగోలు చేసిన భూమి పక్కన ఉందని సర్వేయర్లు నిర్ధారించారు. ఆ మేరకు హద్దులను కూడా చూపించారు. ఇదిలా ఉంటే 197/2లో రైతులు 15ఏళ్ల కిందటే లేఅవుట్‌వేసి 14మందికి ప్లాట్ల రూపంలో విక్రయించారు. వీటిని కొన్న వారు, రైతులు తమభూమిలోకి కల్పన దౌర్జన్యంగా ప్రవేశించి ప్రహరీ నిర్మిస్తుందని వినవించుకున్నా పట్టించుకోలేదని వాపోతున్నారు. దీనికితోడు 197/2లో తాను నిర్మించుకున్న రేకుల ఇల్లుతోపాటు తనపేరుపై ఉన్న విద్యుత్ మీటర్‌ని సైతం కల్పన దొడ్డిదారిలో మార్చుకున్నారని పేరూరుకు చెందిన హిమంత్‌ఆచారి అంటున్నారు. ఏళ్ల తరబడి ఉన్న భూవివాదం సర్వే ద్వారా కొలిక్కి రావడంతో రైతులు, కొనుగోలుదారులు సంతోషం వ్యక్త పరుస్తున్నారు.

తెలుగుభాషను సంరక్షించుకుందాం..!



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న చక్రవర్తి, కృష్ణమూర్తి

తిరుపతిరూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): తెలుగుభాష ఎంతో గొప్పదని, దాన్ని సంరక్షించుకుందామని పలువురు వక్తలు కోరారు. తిరుపతిలోని సంస్కృత వర్సిటీలో భావనాప్రియ సాహితీ వేదిక ఆధ్వర్యంలో తెలుగుభాష జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. భావనసాహితీ వేదిక ద్వారా తెలుగుభాషలో రచించిన 22 పుస్తకాలను ఆవిష్కరించారు. సాహితీవేదిక అధ్యక్షుడు ఎన్‌సీహెచ్ చక్రవర్తి మాట్లాడుతూ.. తెలుగుభాష ఔన్నత్యాన్ని వివరించారు. డాక్టర్ అల్లాడి మోహన్ మాట్లాడుతూ తెలుగుభాష సంరక్షణకు ఈ వేదికను ఉపయోగించడం సంతోషంగా ఉందని తెలిపారు. వీసీ ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తెలుగుతోపాటు సంస్కృతాన్ని కూడా అధ్యయనం చేయాలని ఆకాంక్షించారు. సీవోఈ డాక్టర్ సాంబశివమూర్తి, తెలుగువిభాగ అధ్యాపకులు డాక్టర్ బి.నల్లన్న, రచయితలు, కవులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యం అభినందనీయం

టీటీడీ బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం

తిరుపతి (జీవకోన), నవంబరు 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పలు ఆలయాల పాలకమండళ్లలో నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని టీటీడీ బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయీ బ్రాహ్మణులకు క్యాబినెట్‌తో పాటు ఆలయాల పాలకమండళ్లలో చోటు కల్పించడం హర్షించదగ్గ విషయ మన్నారు. టీటీడీ పాలకమండలిలో పేద నాయీ బ్రాహ్మణుడుని అయిన తనకు అవకాశం కల్పించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం, నాయీ బ్రాహ్మణులు ముని బాలకుమార్, శంకర్, ప్రసాద్, మల్లికార్జున, గంగులప్ప, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ దరఖాస్తుకు గడువు పొడిగింపు

తిరుపతి(విద్య), నవంబరు 8(ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 9, 11 తరగతుల్లో ప్రవేశాలకుగాను దరఖాస్తు గడువును ఈ నెల 19వ తేదీ వరకు పొడిగించినట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 9వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చని,2010 మే 1 నుంచి 2012 జూలై 31వ తేదీ మధ్య జన్మించి ఉండాలన్నారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 11వ తరగతిలో ప్రవేశానికి అర్హులని, వీరు 2008 జూన్ 1 నుంచి 2010 జూలై 31 మధ్య జన్మించిన వారై ఉండాలని వెల్లడించారు. దరఖాస్తు చేసుకోదలచిన విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతూ ఉండాలని తెలిపారు. 2025 ఫిబ్రవరి 8వ తేదీన పరీక్ష జరుగనుందని, వివరాలకు 8688888802 / 93999 76999లలో సంప్రదించాలని సూచించారు.

ముగ్గురు 'ఎర్ర'స్మగ్లర్ల అరెస్టు .. 23 దుంగల స్వాధీనం

మంగళం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాజంపేట అటవీ ప్రాంతంలో టాస్క్‌ఫోర్సు పోలీసులు శుక్రవారం ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసి, కారుతో సహా 23 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. కడప జిల్లా టాస్క్‌ఫోర్సు సబ్ కంట్రోల్ ఆర్ఐ చిరంజీవులకు చెందిన ఆర్ఎస్ఐ నరేష్ బృందం, అటవీ శాఖ సిబ్బంది అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలోని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఎస్ఆర్ పాళెం వద్ద కొంతమంది కారులో ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ టాస్క్‌ఫోర్సు పోలీసుల కంట పడ్డారు. ముగ్గురిని పట్టుకోగా మిగిలిన వారు పారిపోయారు. పట్టుబడ్డ వారిలో ఇద్దరు కడప జిల్లాకు చెందినవారు కాగా ఒకరు తమిళనాడు రాణిపేట జిల్లాకు చెందినవాడిగా గుర్తించారు. కారుతో సహా ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఆ ముగ్గురిపై గతంలోనూ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. టాస్క్‌ఫోర్సు సీఐ సురేష్‌కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



స్మగ్లర్ల అరెస్టు చూపుతున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు

దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం



జేసీతో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ నాయకులు

తిరుపతి(కలెక్టరేట్) నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గరికిముక్కు సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి గౌటుకుల జాషువా అన్నారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో జేసీ శుభం బన్సల్‌ను కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. దళిత క్రైస్తవులను షెడ్యూల్ కులాల్లో చేరిస్తే దళిత హిందు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుంద న్నారు. వారి అభివృద్ధికి ఆటంకం ఏర్పడు తుందని తెలిపారు. వారిని ఎస్సీ జాబితా నుంచి తొలగించాలని కోరారు. కార్యక్రమంలో లీలాకృష్ణ, పెనుబాల చంద్రశేఖర్, సూర్య కిరణ్, కిరణ్, సురేష్‌నాయక్, కుమార్ పాల్గొన్నారు.

చెరకులో యాజమాన్య పద్ధతులు పాటించాలి



తిరుపతిరూరల్, నవంబరు8(ఆంధ్రజ్యోతి): చెరకు పంట సాగులో యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ వి.సుమతి తెలిపారు. తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లెలోని వ్యవసాయ పరిశోధనా స్థానంలో శుక్రవారం చెరకులో మేలైన యాజమాన్యం-బెల్లం తయారీలో మెలకువలు అనే అంశంపై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలతో రైతులు కలసి క్షేత్ర పర్యటన చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ చెరకు సాగు విస్తీర్ణం తగ్గడానికి కారణాలు, సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. పరిశోధనా స్థానం హెడ్ డాక్టర్ ఎన్వీ సరళ మాట్లాడుతూ పంట సాగులో చీడపీడలు, విత్తనశుద్ధి ప్రాముఖ్యత, జీవన ఎరువుల ఆవశ్యకత, వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. శాస్త్రవేత్త ఆర్‌కే ఠాగూర్ పరిశోధనా స్థానంలోని చెరకు రకాలు, వాటి దిగుబడి, డాక్టర్ వజంత బెల్లం తయారీలో మెలకువలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల సాగుపై శాస్త్రవేత్త డాక్టర్ శ్రీవల్లిదేవి వివరించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, SHEK MAHBUB BASHA (Old Name), R/of 3-269-B3, Rama Rao Colony, Madanapalle - 517325, Annamayya Dt, AP. I have changed my name as SHAIK MAHABOOB BASHA (New Name).
AJT - 4474

CHANGE OF NAME
I, N NAGARAJA (Old Name) R/of 2-248, Ediga Palli, Bodevari Palli, Chintamakula Palli, Punganur - 517247, Chittoor Dist, AP. I have changed my name as JANGAM NAGARAJA (New Name).
AJT - 4475

CHANGE OF NAME
I, Prodduturu Thasleem W/o Shaik Mohammad Thaheer Being a Parent Of Shaik Zoya Mehak (Old Name) R/o: 6-25, Railway Gate Street, Pileru, Annamayya Dt, A.P. Do Here By Declared I Have Changed My Children Name As Shaik Afra Tahir (New Name) S/o Shaik Mohammad Thaheer
AJT - 4477

WANTED
Urgent requirement Telecallers (Female Only) Sales Manager & Sales Executives & CRM for OSM Electrical Vehicles Three Wheeler, Four Wheeler Showroom, Tirupati. Cell : 91827 72077
AJT - 4470

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ టెస్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రదించండి 7382114647
AJA- 198462

PLOT FOR SALE
New Venture Launched near TIRUPATI IIT & IISER (Yerpedu) Spot registration with final approval & 36 months Emi: 88015 01376
AJT-4465

TAKE OVER
బ్యాంకు, ప్రైవేట్ సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారం మా డబ్బుతో విడిపించి ఇతర సంస్థలో తాకట్టు పెట్టబడును సంప్రదించండి. 89199 62254
AJT - 4461

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తిరుపతి(ఆటోనగర్) నవంబరు8 (ఆంధ్రజ్యోతి): తిరుపతి విద్యుత్ టౌన్ డివిజన్ పరిధిలోని నాలుగు సబ్ డివిజన్‌లలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ వి.చంద్రశేఖరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైన్లలో మరమ్మతులు చేపట్టనున్న కారణంగా వరదరాజనగర్, సిరిపురం కాలనీ, సప్తగిరి నగర్, ద్వారకనగర్, ఎన్జీవో కాలనీ, ప్రశాంతినగర్, ఖాదీకాలనీ, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, కొర్లగుంట రోడ్డు, తాతయ్యగుంట గుడి ప్రాంతం, అబ్బన్నకాలనీ, అశోక్‌నగర్, ఎల్ఐసీ రోడ్డు, నెహ్రూనగర్, బొమ్మగుంట, అన్నపూర్ణమ్మ గుడి ప్రాంతం, కెనడినగర్‌లో సరఫరా ఉండదని తెలిపారు. అలాగే ఎంకేనాయుడు కాలనీ, ఎస్‌టీవీ నగర్, ఎయిర్ బైపాస్ రోడ్డు, అవిలాల సెక్షన్ పరిధిలోని అన్ని ప్రాంతాలు, దామినేడు, శ్రీనివాసం సెక్షన్ల పరిధిలోని తిరుచానూరు, రేణిగుంట టౌన్, రూరల్ సెక్షన్లలో పాడిపేట, యోగిమల్లవరం, కస్తూరి కండ్రిగ, ముండ్లపూడి, బ్రాహ్మణపట్టు, పాతూరు, వినాయకనగర్, కొత్తూరు, రేణిగుంట మండలం సూరప్పకశం, విప్పమానుపట్టెడ, గాజులమండ్యం గ్రామం, పారిశ్రామికవాడ, విమానాశ్రయం, తూకివాకం, కరకంబాడి, ఎలమండ్యం, కుర్రకాలువ తదితర గ్రామాల్లో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యుత్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



విద్యుత్ అదాలత్‌లో శ్రీనివాస అంజనేయమూర్తి

తినుపతి (ఆటోనగర్) నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్వహించే విద్యుత్ అదాలత్‌లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి కోరారు. పాత తిరుచానూరు రోడ్డులోని విద్యుత్ ఈఈ కార్యాలయంలో శుక్రవారం తిరుపతి టౌన్ డివిజన్ వినియోగదారుల కోసం ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయమూర్తి వినియోగదారుల నుంచి వినతులు తీసుకున్నారు. దీర్ఘకాలిక సమస్యలను ఇలాంటి సందర్భాల్లో పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. సభ్యులు కె.రామమోహనరావు, ఎస్.ఎల్.అంజనీకుమార్, ఈఈ వి.చంద్రశేఖరరావు, ఎస్ఏవో శ్రీనివాసులు, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

నేడు ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశ పరీక్ష

తిరుపతిరూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున వర్సిటీలోని దూరవిద్య కేంద్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి శనివారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక భవానీనగర్‌లోని గేట్ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రవేశపరీక్ష జరుగుతుందని కళాశాల చైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆసక్తిఉన్న వారు పరీక్షా ఫీజు కింద రూ.500 చెల్లించాలని తెలిపారు. తత్కాల్ పద్ధతిలో విద్యార్హత పత్రాలతో రూ.1,500చెల్లించి నేరుగా పరీక్షరాసే అవకాశం ఉందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు డిగ్రీలో 45-50శాతం మార్కులు కలిగి ఉండాలని, ఎంసీఏ కోర్సులో ప్రవేశానికి డిగ్రీలో గణితాన్ని చదివి ఉండాలని పేర్కొన్నారు. పరీక్ష ఫీజు చెల్లించిన విద్యార్థులు హెచ్‌టీటీపీ://ఏఎన్‌యూసీడీఈ.ఇన్ఫో వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం 6302 336171, 9000490820లను సంప్రదించాలని కోరారు.

బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



తిరుపతి (క్రీడలు), నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు మంగళం ట్రెండ్స్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం కేశవులనాయుడు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు జీవన్, శశికుమార్, సోమశేఖర్, హరిప్రియ, 9వ తరగతి శశిపాండు, హర్షిత, జనని, యువకీర్తి ఎంపికైనట్లు చెప్పారు. వీరు శనివారం నుంచి 11వ తేదీ వరకు గుంటూరు జిల్లా మందపాడులో జరిగే రాష్ట్రస్థాయి అండర్ 17 బేస్‌బాల్ పోటీలలో పాల్గొననున్నారు. పీడీలు రామకృష్ణ, సాంబశివరావు క్రీడాకారులను అభినందించారు.

టీటీడీ ఎంప్లాయీస్ బ్యాంక్ డైరెక్టర్‌గా చీర్ల కిరణ్ బాధ్యతల స్వీకరణ

తిరుపతి అర్బన్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): టీటీడీ ఎంప్లాయీస్ బ్యాంకు డైరెక్టర్‌గా చీర్ల కిరణ్ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. పరిపాలన భవనంలోని బ్యాంకు ఆవరణలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, చాంబర్‌లో బాధ్యతలు తీసుకున్నారు. అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

నేడు రాయలచెరువులో వాటర్ స్పోర్ట్స్ డెమో

తిరుపతి(క్రీడలు), నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సరికొత్త క్రీడలను పరిచయం చేయడంలో భాగంగా శనివారం రాయలచెరువులో శాప్ చైర్మన్ ఎ.రవినాయుడు ఆధ్వర్యంలో వాటర్‌స్పోర్ట్స్ డెమో నిర్వహించనున్నారు. చెరువు సువిశాలంగా ఉండడంతో వాటర్ స్పోర్ట్స్ ప్రవేశపెట్టడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నరసింహయాదవ్, ఏపీ వాటర్ స్పోర్ట్స్‌సంఘం అధ్యక్షుడు బలరామనాయుడు హాజరుకానున్నారు.

అర్హులకే టిడ్కో ఇళ్లు



అజయ్‌కుమార్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే ఆరణి, రాజారెడ్డి

తిరుపతి అర్బన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): టిడ్కో ఇళ్లను అర్హులకు మాత్రమే కేటాయించేలా చర్యలు తీసుకుంటామని టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ అన్నారు. నెల్లూరు పర్యటనను ముగించుకుని శుక్రవారం విజయవాడకు తిరుగు ప్రయాణంలో తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న ఆయన్ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన నగరాధ్యక్షుడు రాజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఏర్పేడు మండలం అంజనేయపురంలో అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మరిన్ని విషయాలపై చర్చించారు.

బీఆర్‌నాయుడికి సైకం అభినందన



తిరుపతి రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడిని రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సైకం జయచంద్రారెడ్డి శుక్రవారం తిరుమలలో మార్యదపూర్వకంగా కలసి అభినందించారు. దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు.

టీడీపీకి రూ.25వేలు విరాళం



తిరుపతి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ సీనియర్ నేత ఆర్.కృష్ణమనాయుడు మనవడు తిరుపతి నియోజకవర్గ టీడీపీ ప్రొఫెషనల్ వింగ్ నాయకుడు సుమంత్ చౌదరి రూ.25వేలను పార్టీ నిధికోసం విరాళంగా అందజేశారు. శుక్రవారం సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును కలిసి చెక్కు అందజేశారు. పార్టీ ప్రొఫెషనల్ వింగ్‌లో చురుకుగా ఉంటున్న సుమంత్ చౌదరిని సీఎం ఈ సందర్భంగా అభినందించారు.

రవాణా మంత్రికి సన్మానం



తిరుపతి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : తిరుపతి పర్యటనకు వచ్చిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి శుక్రవారం పార్టీ నాయకులు, సన్నిహితులు ఘన స్వాగతం పలికారు. రాయల్‌నగర్‌లోని మంత్రికి సన్నిహితుడైన, ప్రముఖ వ్యాపారవేత్త గుణకల మురళి నివాసానికి అతిథిగా వచ్చి పాత మిత్రులతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వీవీమహల్ అధినేత పురంధర్, వ్యాపారవేత్తలు బాలకృష్ణారెడ్డి (యూకే) తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేత ఎస్వీయూ కళాశాల


తిరుపతి(క్రీడలు), నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీ మైదానంలో శుక్రవారం సాయంత్రం జరిగిన అంతర కళాశాలల మెన్ కబడ్డీ పోటీల్లో ఎస్వీయూ కాలేజీ జట్టు విజయకేతనం ఎగురవేసింది. టీఎస్సార్ కళాశాల(తిరుపతి)రన్నరప్‌తో సరిపెట్టుకుంది. వ్యాయామ విభాగాధిపతి ఎం.శివశంకర్‌రెడ్డి, చిత్తూరు డీఎస్‌డీవో బాలాజీలు విజేత జట్టుకు పతకాలు, బహుమతులు ప్రదానం చేశారు.

వివాద్ సే విశ్వాస్ పథకంపై అవగాహన

తిరుపతి అర్బన్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ఆదాయ పన్ను పెండింగ్ కేసుల పరిష్కారానికి భారత ప్రభుత్వం ప్రకటించిన వివాద్ సే విశ్వాస్ 2024 పథకంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. బాలాజీకాలనీలోని సీఏ కార్యాలయంలో విజయవాడ ఆదాయ పన్నుశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.సునీత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. తిరుపతి శాఖ చార్టెర్డ్ అకౌంటెంట్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ వివాద్ సే విశ్వాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తిరుపతి కమిషనర్ టి.వి.వంశీధర్, మధుసూదన బాబు, జగదీష్‌శర్మ, నరసింహులు పాల్గొన్నారు.









పనబాక లక్ష్మి | జ్యోతుల నెహ్రూ | కృష్ణమూర్తి వైద్యనాథన్ | సదాశివరావు | సౌరభ్ బోరా

టీటీడీ బోర్డు సభ్యుల ప్రమాణస్వీకారం

తిరుమల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): టీటీడీ బోర్డు సభ్యులుగా జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, సౌరభ్ బోరా, సదాశివరావు, కృష్ణమూర్తి వైద్యనాథన్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం శ్రీవారిని దర్శించుకుని రంగనాయక మండపానికి చేరుకున్న వారిని వేదపండితులు ఆశీర్వదించారు.అదనపు ఈవో శ్రీవారి చిత్రపటాలు,లడ్డూప్రసాదాలు అందజేశారు. ప్రమాణస్వీకారం అనంతరం పనబాక లక్ష్మి మీడియాతో మాట్లాడుతూ.. తనను టీటీడీ బోర్డు సభ్యురాలిగా నియమించిన సీఎం చంద్రబాబుకు, లోకేశ్‌కు ధన్యవాదాలు అన్నారు.దేవదేవుడికి సేవ చేసుకునే అదృష్టం కలిగించిన సీఎంకు జ్యోతుల నెహ్రూ కృతజ్ఞతలు తెలిపారు.తిరుమలకు సామాన్యుడిగా, వీఐపీగా వచ్చిన సందర్భాలున్నాయన్నారు. ఆ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సేవలందిస్తానన్నారు.

వేద విద్యార్థులు సనాతన ధర్మాన్ని ప్రబోధించాలి

● టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



తిరుమల, నవంబరు8(ఆంధ్రజ్యోతి): వేద విద్యార్థులందరూ తమ కోర్సుల్లో నైపుణ్యం సాధించి సనాతన ధర్మాన్ని ప్రబోధించాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. తిరుమలలోని ధర్మగిరి వేద విజ్ఞాన పీఠాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. తొలిసారిగా వేదవిజ్ఞాన పీఠానికి వచ్చిన చైర్మన్‌కు ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ అవధాని వేదమంత్రోచ్చారణల నడుమ వేదాశీర్వచనం నిర్వహించి సంప్రదాయపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో చైర్మన్ మాట్లాడుతూ.. ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని, మరోసారి త్వరలో విద్యార్థులందరినీ కలుస్తానన్నారు. సనాతన ధర్మాన్ని మరింత ఉన్న శిఖరాలకు తీసుకెళ్లాలన్నదే తమ సంకల్పమన్నారు. తొలుత ప్రిన్సిపాల్ తిరుమలలో వైదిక సంస్థ ఆవిర్భావం, ప్రాభవం గురించి చైర్మన్‌కు వివరించారు. అక్కడి నుంచి చైర్మన్ తిరుమలలోని గోశాలను సందర్శించారు. నవనీత సేవలో స్వయంగా పాల్గొని సేవకులు చేస్తున్న సేవలను పరిశీలించారు. ఏకాంత సేవకు వినియోగించే వెన్నను తయారు చేసే విధానాన్ని చూశారు. వెన్నను స్వయంగా తన చేతులపై సేవకులకు అందజేశారు. గోపూజలోనూ పాల్గొన్నారు. అక్కడి నుంచి పెద్దజీయర్ మఠానికి వెళ్లి పెద్దజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. తర్వాత అఖిలాండం వద్ద కొబ్బరికాయ కొట్టి బేడి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమాల్లో ధర్మగిరి ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్ ప్రసాద్, గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







ఉరకలెత్తిన యువ తరంగం







స్టెప్పులేశారు. పాటలుపాడారు. శాస్త్రీయ నృత్యాభినయంతో అలరించారు. దేవతామూర్తులు, శ్రీకృష్ణదేవరాయలు, అష్టదిగ్గజాలు.. ఇలా విభిన్న వేషధారణలతో ఆకట్టుకున్నారు. కోలాటాలతో ప్రదర్శన ఇచ్చారు. చదువులోనే కాదు కళలలోనూ తమ ప్రావీణ్యాన్ని చాటారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో శుక్రవారం ప్రారంభమైన మూడు రోజుల 'యువ తరంగ్' కార్యక్రమంలో యువోత్సాహం ఉరకలెత్తింది. శ్రీనివాస ఆడిటోరియం వేదికగా కార్యక్రమాలు జరిగాయి. అంతకుముందు యూనివర్సిటీ ప్రాంగణంలో కళా బృందాల ర్యాలీ, ప్రదర్శన ఆకట్టుకుంది. పలు కళాశాలలకు చెందిన వేలాది మంది కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.







నేటి కార్యక్రమాలిలా..

శనివారం ఉదయం 10 నంచి యూనివర్సిటీలోని పలు కేంద్రాల్లో వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు ప్లాస్టిక్‌రహిత తిరుపతి అంశంపై శ్రీనివాసా ఆడిటోరియంలో సామాజిక కార్యకర్త శివాజీ పలేటి ప్రసంగించనున్నారు.

- తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆంధ్రజ్యోతి

తిరుపతి పీటీసీ డీఎస్పీగా షానుషేక్

తిరుపతి(నేరవిభాగం), నవంబరు 8(ఆంధ్రజ్యోతి): తిరుపతి పోలీసు శిక్షణ కేంద్రం డీఎస్పీగా షానుషేక్ నియమితులయ్యారు. చిత్తూరులోని డీటీసీ నుంచి ఈయన బదిలీపై ఇక్కడికి వస్తున్నారు. ఇక, ఎక్కడా పోస్టింగ్ లేకుండా వెయిటింగ్‌లో ఉన్న విజయశేఖర్‌ను చిత్తూరు మహిళా స్టేషన్‌కు డీఎస్పీగా నియమించారు. ఈ మేరు డీజీపీ ద్వారకా తిరుమలరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారంతా రెండ్రోజుల్లో బాధ్యతలు తీసుకోవాలని పేర్కొన్నారు.

టౌన్‌బ్యాంక్ అప్రైజర్ తొలగింపు

తిరుమల, నవంబరు8(ఆంధ్రజ్యోతి): తిరుపతి టౌన్ బ్యాంక్ తిరుమల బ్రాంచ్‌కు చెందిన అప్రైజర్‌ను విధుల నుంచి తొలగించినట్టు తెలిసింది. ఈబ్యాంక్‌లో నకిలీ నగలపై రుణం తీసుకున్నారనే ఆరోపణలు ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే బ్యాంక్ అప్రైజర్‌ను తొలగించినట్టు సమాచారం. ఈఅంశంపై ఫిర్యాదు చేసేందుకు బ్యాంక్ అధికారులు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా సంబంధిత పత్రాలను సమర్పించాలని సూచించారు.

డీఎంకే నేత కోవై సెల్వరాజ్ కన్నుమూత

● తిరుమలలో కుమారుడి వివాహ వేడుకలకు హాజరు
● తిరుగు ప్రయాణంలో గుండెపోటుతో మృతి ● సీఎం స్టాలిన్ సంతాపం



కోవై సెల్వరాజ్ (ఫైల్‌ఫొటో)

చెన్నై, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు మాజీ ఎమ్మెల్యే, డీఎంకే ప్రచార విభాగ కార్యదర్శి కోయంబత్తూరు సెల్వరాజ్ (66) హఠాన్మరణం పాలయ్యారు.తిరుపతి సమీపంలోని తిరుచానూరులో శుక్రవారం సాయంత్రం కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆయన తీవ్ర గుండెపోటుకు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించారు.సెల్వరాజ్ భౌతిక కాయానికి శనివారం కోవైలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. అన్నాడీఎంకేలో ఎమ్మెల్యేగా వ్యవహరించిన సెల్వరాజ్ ఆ పార్టీ అధినేత్రి జయలలిత మరణానంతరం జరిగిన పరిణామాల్లో డీఎంకే తీర్థం పుచ్చుకున్నారు. మంచి వాగ్ధాటి, ప్రజల్లో ఆయనకున్న ఆదరాభిమానాలను గమనించిన స్టాలిన్ డీఎంకే అధికార ప్రతినిధిగా, ప్రచార కార్యదర్శిగా నియమించారు. అప్పటి నుంచి ఆయన డీఎంకే ప్రచారానికి గట్టిగా కృషి చేస్తున్నారు. రెండు రోజుల క్రితం స్టాలిన్ కోవై పర్యటనకు వెళ్లినప్పుడు కూడా అన్నీ తానై వ్యవహరించిన సెల్వరాజ్ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేశారు. శుక్రవారం జరిగే కుమారుడి వివాహం కోసం గురువారమే కుటుంబ సభ్యులతో ఆయన తిరుపతి చేరుకున్నారు. శుక్రవారం సాయంత్రం కుమారుడి వివాహం జరిగిన కొద్దిసేపటికే తీవ్ర గుండెపోటుకు గురయ్యారు. కుటుంబీకులు ఆయనను ఆస్పత్రికి తరలించేలోపే తుది శ్వాస విడిచారు. కాగా సెల్వరాజ్ మృతి పట్ల ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్ర సంతాపం ప్రకటించారు.డీఎంకే విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరినప్పటి నుంచి ఎనలేని సేవ చేశారని గుర్తు చేసుకున్నారు.స్టాలిన్‌తో పాటు వివిధపార్టీల నేతలు కూడా సెల్వరాజ్ మృతికి సంతాపం తెలిపారు.

ప్రతిభను వెలికి తీసేందుకు
పోటీలు దోహదం చేస్తాయి

● మాజీ మంత్రి గల్లా అరుణకుమారి
● డాక్టర్ జగదీశ్‌కి గల్లా జీవితసాఫల్య పురస్కారం ప్రదానం
● ముగిసిన క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ 10వ వార్షికోత్సవాలు



జగదీశ్‌కి పురస్కారం ప్రదానం చేస్తున్న అరుణకుమారి

తిరుపతిరూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కంపెనీలలో పనిచేసే ఉద్యోగుల్లో అంతర్లీనమై ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని మాజీమంత్రి గల్లా అరుణకుమారి అన్నారు. ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ 10వ వార్షికోత్సవాలు శుక్రవారం ముగిశాయి. క్వాలిటీ ఫోరమ్ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్‌ని స్థాపించడంలో ప్రధాన భూమిక పోషించి, దానికి ఆర్థికంగా, సంస్థాగతంగా సహాయసహకారాలు అందించిన అమరరాజా గ్రూప్స్ వ్యవస్థాపక చైర్మన్ గల్లా రామచంద్రనాయుడు గౌరవార్థం ఆయన పేరుపై గల్లా జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రవేశపెట్టారు. ఆరోగ్య రంగంలో విశిష్ట సేవలందించిన డాక్టర్ జగదీశ్‌కి ఈ అవార్డును ముఖ్య అతిథిగా హాజరైన అరుణకుమారి చేతుల మీదుగా అందజేశారు. ఆమె మాట్లాడుతూ దేశంలోని అతిపెద్ద సర్కిల్స్‌లో తిరుపతి చాప్టర్ ఒకటిగా ఉండడం చాలా సంతోషదాయకమన్నారు. చాప్టర్ ఆధ్వర్యంలో ఇటువంటి బృహత్తర కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఉద్యోగుల ప్రతిభను వెలికితీసే అవకాశం ఉంటుందని, అలాగే సంస్థల్లో క్వాలిటీ విభాగాన్ని మెరుగుపరచుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అవార్డు గ్రహీత డాక్టర్ జగదీశ్ మాట్లాడుతూ ఈ పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి అత్యున్నత స్థాయికి ఎదిగిన రామచంద్రనాయుడు అనేక సంస్థలను ఏర్పాటు చేసి వేలాదిమందికి ఉపాధి కల్పిస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. అవార్డు అందించిన క్వాలిటీఫోరమ్ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కాగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సంస్థల నుంచి దాదాపు 2వేలమంది, 303బృందాలు హాజరయ్యాయి. వివిధ సమస్యలకు వారు కనుగొన్న పరిష్కార మార్గాలు, సాధించిన ఫలితాలను ఈ పోటీల్లో వివరించారు. 20 బృందాలకు బెస్ట్ క్వాలిటీ సర్కిల్ అవార్డులు, క్వాలిటీ సర్కిల్స్ అమలు చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన పది సంస్థలకు, నాయకత్వ ప్రతిభచాటిన 15మంది ప్రముఖులకు అవార్డులను ప్రదానం చేశారు. అలాగే బంగారు, వెండి పతకాలను అందజేశారు. ఏపీఐఐసీ చీఫ్ జనరల్ మేనేజర్ ఐఎల్ రామ్, ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ గంగిరెడ్డి, అమరరాజ చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ ఢిల్లీబాబు, బ్లిస్ హోటల్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, రాక్మెన్ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ జగదీశ్, తిరుపతి చాప్టర్ చైర్మన్ జగన్‌మోహన్, జనరల్ సెక్రటరీ సులోచన తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో డెంగ్యూ కేసు నమోదు

చంద్రగిరి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): చంద్రగిరి పంచాయతీ ఆకుతోట వీధిలో డెంగ్యూ కేసు నమోదైంది. బాధితుడిని మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాస్పత్రికి తరలించారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూపకుమార్ బాధితుడి ఇంటి పరిసరాలను పరిశీలించారు. ప్రజలందరూ ఫ్రైడే డ్రై డేగా పాటించాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

2 ఎక్స్‌కవేటర్లు, 7 ఇసుక ట్రాక్టర్లు సీజ్



చంద్రగిరి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): చంద్రగిరి మండలం నరసింగాపురం సమీపంలోని స్వర్ణముఖి నదిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ఎక్స్‌కవేటర్లు, ఏడు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డివారి రాజశేఖరరెడ్డి పొలాల వద్ద స్వర్ణముఖిలో ఇసుక అక్రమంగా తవ్వి తరలిస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ శివరామసుబ్బయ్య ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ దివాకర్, ఆర్ఐ భాస్కర్, వీఆర్వోలు, వీఆర్ఏలు పోలీసుల సాయంతో స్వర్ణముఖినదిలో దాడులు నిర్వహించారు. రెండు ఎక్స్‌కవేటర్ల సాయంతో ఏడు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండగా సీజ్ చేశారు. వాటిని పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, నవంబరు8(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. మంత్రాలయం రాఘవేంద్ర మఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, జనార్ధన్‌రావు, విరుపాక్ష, విష్ణుకుమార్ రాజు, క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్, గాయకుడు కార్తీక్, సినీనటుడు గబ్బర్‌సింగ్ సాయి ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూప్రసాదాలు అందజేశారు.



కార్తీక్ - సుబుదేంద్రతీర్థ స్వామి - కృష్ణమాచారి శ్రీకాంత్

సుస్థిర పద్ధతులతో మామిడిలో అధిక దిగుబడి



మాట్లాడుతున్న ఉద్యానవనశాఖ అదనపు డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి

తిరుచానూరు, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా మామిడి సాగులో అధిక దిగుబడి, నాణ్యతను సాధించవచ్చని రాష్ట్ర ఉద్యానవనశాఖ అదనపు డైరెక్టర్ హరినాథరెడ్డి తెలిపారు. తిరుచానూరు సమీపంలోని తాజ్ హోటల్‌లో మామిడి విలువపై భారతీయ పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మామిడి పండించే అగ్రగామి రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటన్నారు. రాష్ట్రంలో మామిడి రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లకు, ముఖ్యంగా వాతావరణం- స్మార్ట్ టెక్నాలజీలను అవలంబించడం, పంట కోత అనంతరం నిర్వహణ పద్ధతులను మెరుగుపరడచంలో వినూత్న పరిష్కారాలను చర్చించడానికి ఇది ఒక వేదిక అన్నారు. ఈ వేదిక రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, వ్యవసాయ సాంకేతిక నిపుణులు, ఉద్యానశాఖ, నాబర్డు, ఇతర కీలక సంస్థల ప్రతినిధులను ఒక చోట చేర్చిందని తెలిపారు. సెన్సార్ ఆధారిత వ్యవసాయం, వాతావరణ ఆధారిత వ్యవసాయం, మామిడి పంట వ్యవసాయ పద్ధతులు, ప్రాసెసింగ్, ఎగుమతి, నాణ్యత తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సీఐఐ చైర్మన్ పుష్పిత్‌గార్గ్, లక్ష్మీప్రసాద్, విజయ విహార, నాబార్డు ఏజీఎం సునీల్, రైతు ఉత్పత్తిదారుల సమాఖ్యలు, వ్యవసాయ సాంకేతిక సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పుత్తూరు వార్తలు

ఓటరు నమోదు, సవరణకు అవకాశం

● మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్



ఎన్నికల సిబ్బంది సూచనలిస్తున్న కమిషనర్

పుత్తూరు అర్బన్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ మంజునాథ్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల సిబ్బందితో సమావేశమయ్యారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 8, 9, 23, 24 తేదీల్లో బూత్ లెవల్ ఏజెంట్లు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారన్నారు. నమోదు, మార్పులకు సంబంధించిన వినతులు స్వీకరించాలని బీఎల్వోలను ఆదేశించారు

సంక్షేమ పథకాలు కొనసాగేందుకు
ఎన్పీసీఐ అనుసంధానం తప్పనిసరి

పుత్తూరు అర్బన్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తప్పనిసరిగా లబ్ధిదారుల బ్యాంకు, పోస్టాఫీసు ఖాతాలను నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్పీసీఐ)తో అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుందని కమిషనర్ మంజునాథ్ గౌడ్ పేర్కొన్నారు. అంతేకాకుండా ఎన్పీసీఐతో ఆధార్ అనుసంధానం చేసుకోని పక్షంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా వచ్చే లబ్ధి ఖాతాల్లో జమ కాదన్నారు.

చినబాబుకు నేతల జన్మదిన శుభాకాంక్షలు



పుత్తూరు అర్బన్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి చినబాబు(మురళీ మోహన్)కు పుత్తూరు టీడీపీ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం స్థానికంగా కేక్ కట్ చేయించడంతో పాటు ఘనంగా సత్కరించారు. కలియుగదైవం వేంకటేశ్వరుడి ఆశీస్సులతో భవిష్యత్తులో మరెన్నో పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.ధనపాల్, తెలుగు రైతు పట్టణ అధ్యక్షుడు ఎ.బాబు నాయుడు, లియోన్ జ్యూస్ ఫ్యాక్టరీ అధినేత గడ్డం లోకాద్రి నాయుడు, నాయకులు ఎం.రమేష్, మురళీకృష్ణ, నైనేరి విక్కీ రాయల్, సిద్దయ్య పాల్గొన్నారు.

రంగుంట శ్మశానం తనిఖీ



ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తున్న దళిత సంఘం నాయకులు

పుత్తూరు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తడుకు పంచాయతీ రంగుంట యానాదులు వినియోగిస్తున్న శ్మశానాన్ని శుక్రవారం ఆర్డీవో రామ్మోహన్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. సర్వే నెం.272-2లో ఉన్న శ్మశానంలో మృత దేహాలను ఖననం చేయకుండా ఓ వ్యక్తి అడ్డుకుంటున్నాడంటూ యానాదుల సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన సిబ్బందితో క్షేత్రస్థాయిలో స్థానికులను విచారణ చేశారు. శ్మశానానికి పట్టా మంజూరు చేయాలని ఆర్డీవోకు స్థానికులు వినతి పత్రం అందించారు. తహసీల్దార్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పుత్తూరు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): పుత్తూరు మండలంలో ఈనెల 9న శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పట్టణ ఏఈ జయసాయి తెలిపారు. 132 కేవీ సబ్‌స్టేషన్ల మరమ్మతులు, విద్యుత్ లైన్ల మీద పడిన చెట్ల కొమ్మల కత్తిరింపులను చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కారణంగా విద్యుత్ అంతరాయానికి కలిగే అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

సామాజిక సర్వేకి సహకరించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రమేష్‌బాబు

పుత్తూరు టౌన్, నవంబర్ 8(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజలకు చేరేందుకు అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఎంపీడీవో రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం పుత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మునివేలమ్మ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందజేయడానికి ఈ సర్వే దోహదపడుతుందని తెలిపారు. ఈ సర్వే ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఏవో కోదండయ్య మాట్లాడుతూ... వేరుశనగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 30 కిలోల బస్తా రూ.1728, దీంతో పాటు విత్తనశుద్ధి మందులు ఇస్తామన్నారు. ఉద్యానవన శాఖ అధికారి సౌజన్య మాట్లాడుతూ రైతులకు అవసరమైన మామిడి సహా ఇతర పండ్ల మొక్కలు, ఆయిల్ పాం, ఉసిరి మొక్కలు ఉచితంగా అందిస్తామన్నారు. వైస్‌ఎంపీపీలు మునస్వామి రెడ్డి, విలమ్మ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంఈవో తిరుమలరాజు, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండండి

బుచ్చినాయుడుకండ్రిగ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలని, లేకపోతే చదువుకు దూరం అవుతారని ఎంఈవో(2) మునిసుబ్రమణ్యం తెలిపారు. మండలంలోని వీఎస్‌పురం ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సెల్‌ఫోన్, టీవీల వలన అనర్థాలపై అవగాహన కల్పించారు. సమాజంలో చదువుతోనే ఉన్నత స్థానం వస్తుందన్నారు.

సీజనల్ వ్యాపారులకు అనుమతి ఇవ్వకండి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వస్త్రదుకాణ యజమానులు

శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాపారులకు అనుమతి ఇవ్వొద్దంటూ శ్రీకాళహస్తి పట్టణంలో వస్త్ర దుకాణ వ్యాపారులు మున్సిపల్ కమిషనర్ గిరికుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పండుగల సందర్భంగా కొంతమంది బయట రాష్ట్రాల నుంచి దుస్తుల విక్రయిస్తూ తమ వ్యాపారాలను దెబ్బతీస్తున్నారన్నారు. జీఎస్టీలు, దుకాణ అద్దెలు కట్టుకుంటూ కొంతమందికి జీవనోపాధి కల్పిస్తూ వ్యాపారం చేస్తున్న తమకు ప్లాట్‌ఫాంపై వ్యాపారం చేసుకునేవారి నుంచి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. అలాంటి వారికి శ్రీకాళహస్తిలో అనుమతులు ఇవ్వకూడదంటూ కమిషనర్ గిరికుమార్‌కు విన్నవించారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

విశ్రాంత తెలుగు అధ్యాపకుడు
రాంగోపాల్‌రెడ్డి కన్నుమూత



సూళ్లూరుపేట, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సాహితీవేత్త, తెలుగుభాషా బోధకుడు రాంగోపాల్‌రెడ్డి(81) కన్నుమూశారు. సూళ్లూరుపేట జూనియర్, డిగ్రీ కాలేజీల్లో సుదీర్ఘకాలం ఆయన లెక్చరర్‌గా చేశారు. దేవదాసీ వ్యవస్థ మీద ఆయన చేసిన పరిశోధనకు డాక్టరేట్ పట్టా లభించింది. ఆత్రేయ కళాపీఠం వ్యవస్థాపకుల్లోనూ ఆయన ఒకరు. సూళ్లూరుపేట హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘంలో క్రియాశీల పాత్ర పోషించేవారు. అనేక సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిన గురువుగా ఆయనకు ఈ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. శుక్రవారం సాయంత్రం ఆయన కన్నుమూశారు. శనివారం ఉదయం పదిగంటలకు సూళ్లూరుపేట సాయిబాబా గుడి ఎదురుగా ఆయన స్వగృహం వద్ద అంత్యక్రియల కార్యక్రమం జరుగుతుంది. రాంగోపాల్ రెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. గురువు హఠాన్మరణం పట్ల సూళ్లూరుపేట హైస్కూల్, జూనియర్ కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘం సంతాపం ప్రకటించింది.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సూళ్లూరుపేట, వెంకటగిరి, నాయుడుపేట, పెళ్లకూరు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలోని మన్నారు పోలూరులో ఉన్న 220 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సూళ్లూరుపేట పట్టణంలోని మన్నారుపోలూరు, వట్రపాలెం, సాయినగర్, సూళ్లూరు, జీఎన్‌టీ రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ శేఖర్ తెలిపారు.

● వెంకటగిరి పట్టణంలోని పాలకేంద్రం వద్ద ఉన్న 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో శనివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈఈ మునిరవిచంద్ర తెలిపారు.

● నాయుడుపేట పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆశాఖ అధికారులు తెలిపారు.

● పెళ్లకూరు మండలంలోని శిరసనంబేడు, చిల్లకూరు, కప్పగుంట కండ్రిగ, చెంబేడు క్రాస్ రోడ్డు సబ్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సురేష్‌బాబు తెలిపారు.

ఆహారపొట్లాల పంపిణీ

గూడూరు అర్బన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక దర్గావీధిలో శుక్రవారం బాస్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఆహార పొట్లాలను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రవీంద్ర బాబు, యశ్వంత్, భావన, బాబ్జీ, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ స్థలంలో ఏర్పాటు చేసిన దుకాణాలు - ఆలయ భూమికి కంచె వేసిన వైనం

రాముడి భూములకు రక్షణ కరువు

● రూ.కోట్ల విలువైన రామాలయ భూములు అన్యాక్రాంతం
● ప్రైవేటు భవనాలు, రోడ్ల ఏర్పాట్లకు సన్నాహాలు
● చందాలతో ధూప, దీప, నైవేద్యాలు
● పట్టించుకోని దేవదాయశాఖ



అరిమేనిపాడులోని శ్రీరాముడి ఆలయం

ఓజిలి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి శ్రీరాముడు ధనవంతుడు... అయితే ఆయనకు ధూప, దీప, నైవేద్యాలు సమర్పించాలంటే చందాలు వేసుకోవాల్సిందే... గ్రామానికి ముఖ ద్వారంలోనే రాములవారికి కోట్ల రూపాయల విలువైన భూములు ఉన్నాయి. ఇవి క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నా దేవదాయ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదు. అసలు ఈ భూములు ఆ శాఖలో ఉన్నాయన్న సంగతి ఇటీవలి వరకు వెలుగులోకి రాలేదంటే విచిత్రమే. ఓజిలి మండలం అరిమేనిపాడు గ్రామంలోని శ్రీరామ మందిరం భూముల పరిస్థితి ఇది. గ్రామంలో రాముడి ఆలయానికి సర్వే నెంబరు 172/12లో 5.67 ఎకరాల తాటితోపుగా పిలువబడే భూములు ఉన్నాయి. గ్రామానికి చెందిన ఐదుగురు పెద్దలు రెండు తరాలుగా ధర్మకర్తలుగా ఉన్నారు. కాలక్రమంలో వారిపేరుతోనే ఆలయ భూములకు పట్టాలు వచ్చాయి. దీనిని గమనించిన అప్పటి గ్రామపెద్దలు, సర్పంచులు భూములను శ్రీరాముడి ఆలయం పేరుతో పట్టాలు చేయించారు. ఈక్రమంలో 2002 సంవత్సరంలో ఈ భూములను దేవదాయ శాఖ పరిధిలోకి తెస్తూ తూర్పుకనుపూరు ఈవో ఆధీనంలోకి మార్చారు. అయితే దేవదాయ శాఖ అధికారులు అరిమేనిపాడులోని శ్రీరామ మందిరం ఆలనాపాలనపై దృష్టిపెట్టలేదు. దీంతో గ్రామంలో ఎవరికి వారు ఆక్రమణలకు పాల్పడుతూ తమకు అనుకూలమైన ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు.

పంచాయతీ భవన శంకుస్థాపనకు విఫలయత్నం

దేవదాయశాఖ ఆధీనంలో ఉన్న ఈ భూముల్లో 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కొందరు పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేశారు. అప్పటి విద్యాశాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి శంకుస్థాపనకు వెళ్లిన సమయంలో పంచాయతీ సర్పంచి కొండూరు ఈశ్వరరాజు దేవదాయ భూముల విషయం మంత్రికి తెలియజేయడంతో ఆమె కార్యక్రమాన్ని విరమించుకుని వెళ్లిపోయారు. కాగా, ప్రస్తుతం కూటమా ప్రభుత్వం చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమంలో ఈ భూముల్లో సిమెంటు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. తీరా ఈ భూములు దేవదాయ శాఖ పరిధిలో ఉన్నాయని తెలియడంతో మిన్నకుండిపోయారు.

చందాలతో ధూప, దీప, నైవేద్యాలు

కోట్ల రూపాయల విలువైన భూములు ఉన్నా శ్రీరాముడి ధూప, దీప, నైవేద్యాలకు చందాలు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీదైన భూములను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టిన వారినుంచి నెలసరి అద్దె వసూలు చేసినా ఆలయ నిర్వహణకు కొరత ఉండదని అంటున్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం

అరిమేనిపాడులోని దేవదాయశాఖ భూముల ఆక్రమణ విషయం ఇటీవలే నాదృష్టికి వచ్చింది. భూములు దేవదాయ శాఖలో చేరిన ఉన్నట్లు గ్రామస్తులు చూపుతున్న ఉత్తర్వులు 20 ఏళ్ల కిందటివి. దీనిపై పూర్తిస్థాయిలో విచారించాల్సిన అవసరం ఉంది. తిరుపతిలోని దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

- ఆలయ ఈవో నవీన్‌కుమార్

7.77 లక్షల ఎకరాలకు సాగునీరు

● సాగునీటి సలహా మండలి సమావేశంలో తీర్మానం
● నీటి విడుదల కొనసాగించాలని నిర్ణయం
● రెండేళ్ల తర్వాత పూర్తి ఆయకట్టుకు సాగునీరు

నెల్లూరు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): రెండేళ్ల తర్వాత ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పూర్తి ఆయకట్టు సాగు చేసేందుకు అవకాశం కలిగింది. ఈ ఏడాది సోమశిల, కండలేరు జలాశయాల కింద 7.77 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని సాగునీటి సలహా మండలి (ఐఏబీ) తీర్మానించింది. ఇందులో సోమశిల కింద 5.51 లక్షల ఎకరాలు ఉండగా, కండలేరు కింద 2.26 లక్షల ఎకరాలు సాగుకానుంది. ఐఏబీ ఛైర్మన్, కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఐఏబీ సమావేశం జరిగింది. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణతో పాటు ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, కావ్య కృష్ణారెడ్డి, నెలవల విజయశ్రీ, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఇరిగేషన్ అధికారులు రెండు ప్రాజెక్టుల్లోని నీటి లభ్యత, ఆయకట్టు వివరాలు, సాగునీటి ప్రతిపాదనలను మండలి ముందుంచారు. దీనిపై చర్చించిన సభ్యులు రబీ సాగుకు సంబంధించి నీటి కేటాయింపులపై కీలక తీర్మానం చేశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఇప్పటికే రెండు జలాశయాల నుంచి నీటి విడుదల జరుగుతుండగా, సాగు పూర్తయ్యే వరకు కొనసాగించాలని నిర్ణయించారు.

● **సోమశిల కింద 5.51 లక్షల ఎకరాలు**

సోమశిల ప్రాజెక్టులో ప్రస్తుతం 69.34 టీఎంసీలు నీరుంది. రానున్న రెండు నెలల్లో మరో 11 టీఎంసీలు ఇన్‌ఫ్లో వస్తుందని అంచనా వేశారు. మొత్తంగా 80.48 టీఎంసీలు అందుబాటులో ఉంటుందని భావించి ఆ మేరకు కేటాయింపులు జరిపారు. డెడ్ స్టోరేజీ 7.70 టీఎంసీలు, తాగునీటి అవసరాలకు 3 టీఎంసీలు, నీటి ఆవిరి 1.50 టీఎంసీలు పోను సోమశిలలో 68.46 టీఎంసీల నీరు మిగులుతుంది. అలానే కనిగిరి, సర్వేపల్లి రిజర్వాయర్లలో 3.17 టీఎంసీలు ఉంది. మొత్తంగా ఈ ఏడాది సాగుకు 71.63 టీఎంసీలు అందుబాటులో ఉంటుందని అధికారులు లెక్కలు వేశారు. దీని ద్వారా 5.51లక్షల ఎకరాలకు 55.10 టీఎంసీలు కేటాయించాలని ఐఏబీలో తీర్మానించారు. అందులో పెన్నార్ డెల్టాలో 2.47 లక్షల ఎకరాలు, కనుపూరు కాలువ కింద 66 వేలు, కావలి కాలువ కింద 1.24 లక్షల ఎకరాలు, ఉత్తర కాలువ కింద 72 వేలు, దక్షిణ కాలువ కింద 42 వేల ఎకరాలకు నీటి కేటాయింపులు జరిపారు. 10 వేల ఎకరాలకు ఒక టీఎంసీ నీటిని వినియోగించేలా నిర్ణయించారు. ఇక రాళ్లపాడుకు మరో 1.50 టీఎంసీలు పోను నికరంగా 15 టీఎంసీలు మిగులుతుందని అంచనా వేశారు. ఈ నీటిని రెండో పంటకు వినియోగించుకునేందుకు అవకాశం ఏర్పడింది.

● **కండలేరు కింద..**

కండలేరు ప్రాజెక్టులో ప్రస్తుతం 49.38 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. రానున్న రెండు నెలల్లో మరో 10.6 టీఎంసీలు ఇన్‌ఫ్లో వస్తుందని అంచనా వేశారు. మొత్తంగా 60 టీఎంసీలు ప్రాజెక్టులో ఉంటుందని, అందులో 8.40 టీఎంసీలు డెడ్ స్టోరేజీ పోను నికరంగా 51.56 టీఎంసీలు మిగులుతుందని ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదించారు. ఇందులో చెన్నై తాగునీటి అవసరాలకు 5 టీఎంసీలు, నెల్లూరు, తిరుపతి జిల్లాల తాగునీటి అవసరాలకు 2 టీఎంసీలు, నీటి ఆవిరి 6 టీఎంసీలు, స్వర్ణముఖి బ్యారేజీ నీటి అవసరాలకు 2 టీఎంసీలు, పరిశ్రమలకు 1.25 టీఎంసీలను, లోయర్ రైపేరియన్ కింద 2.150 టీఎంసీలను కేటాయించారు. అలానే 22.60 టీఎంసీలను నెల్లూరు, తిరుపతి జిల్లాల పరిధిలో 22.6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ఐఏబీలో తీర్మానించారు. ఈ కేటాయింపులు అన్నీ పోగా మరో 10 టీఎంసీలు కండలేరులో మిగులుతోంది. ఈ నీటిని 2025 సంవత్సరంలో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని నిర్ణయించారు.

వైసీపీ పట్టణాధ్యక్షుడికి షోకాజ్ నోటీసు

తడ, నవంబరు 8(ఆంధ్రజ్యోతి) సూళ్లూరుపేట వైసీపీలో నెలకొన్న వర్గ విభేదాలపై అధిష్ఠానం కన్నెర్ర చేసింది. ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు కళత్తూరు శేఖర్ రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ అధిష్ఠానం షోకాజ్ నోటీసు జారీ చేసింది. గత ఎన్నికల ముందు వైసీపీ రెండు వర్గాలుగా చీలిపోయింది. ఎన్నికల సమయంలో వర్గ విభేదాలు వీధికెక్కాయి. నామినేషన్ల సయమంలో అప్పటి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అనుకూల, వ్యతిరేక వర్గాలుగా చీలిపోయి బాహాబాహికి దిగిన ఘటనలు ఉన్నాయి. అప్పటి నుంచి కిలివేటి వ్యతిరేక వర్గం, టీడీపీ నేతలతో సఖ్యతగా మెలుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అందులో భాగంగానే చెంగాళమ్మ ట్రస్టు బోర్డు మాజీ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రా రెడ్డి వైసీపీకి రాజీనామా చేయడం, తన అనుచరులతో కలిసి టీడీపీలో చేరుతున్నామంటూ ప్రకటించడం జరిగింది. ఇదిలా ఉండగా వైసీపీ పట్టణాధ్యక్షుడు శేఖర్‌రెడ్డి టీడీపీ నేతలతో సఖ్యతగా ఉంటూనే పార్టీలో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం తాడేపల్లిలో వైసీపీ అధినేత జగన్‌ను మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కలిసి శేఖర్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. స్పందించిన అధిష్ఠానం షోకాజ్ నోటీసు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడంపై వారం రోజులలోగా వివరణ ఇవ్వాల్సిందిగా ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి షోకాజ్ నోటీసులో పేర్కొన్నారు.

శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలందించేందుకు కృషి



పనబాక లక్ష్మిని సత్కరిస్తున్న టీటీడీ అధికారులు

గూడూరు, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలందించేందుకు తన వంతు కృషి చేస్తానని కేంద్ర మాజీ మంత్రి, టీటీడీ పాలకమండలి సభ్యురాలు పనబాక లక్ష్మి చెప్పారు. శుక్రవారం తిరుమలలో టీటీడీ పాలక మండలి సభ్యురాలుగా పనబాక లక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ అధికారులు పనబాక దంపతులను సత్కరించారు. అనంతరం పనబాక లక్ష్మి మాట్లాడుతూ శ్రీవారికి సేవ చేసే భాగ్యం కల్పించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆలయ పవిత్రను, హిందూ ధర్మాన్ని కాపాడేందుకు కృషి చేస్తానని అన్నారు.

అభినందనలు వెల్లువ

సూళ్లూరుపేట, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): టీడీడీ బోర్డు సభ్యురాలిగా శుక్రవారం తిరుమలలో ప్రమాణ స్వీకారం చేసిన పనబాక లక్ష్మిని పలువురు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఆమె ప్రమాణ స్వీకారానికి సూళ్లూరుపేట నుంచి అభిమానులు తరలివెళ్లాలి. ప్రమాణ స్వీకారం అనంతరం తిరుమలలో పనబాక దంపతులను తిరుపతి పార్లమెంటు తెలుగు యువత అధికారి ప్రతినిధి నాపా మునిరాజా, చంద్ర కలిసి అభినందనలు తెలిపారు.

అక్కంపేట పాఠశాలలో ఎంఈవో తనిఖీలు

తడ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): అక్కంపేట ప్రాథమిక పాఠశాలను ఎంఈవో మల్లికార్జున శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనాల నాణ్యతను పరిశీలించారు. అపార్ స్టేటస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

తడ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం మాంబట్టు సెజ్‌లోని ఇంక్లికాం ఇండియా పరిశ్రమలో ఉద్యోగులకు అవగాహన సదస్సు జరిగింది. సీఐ మురళీకృష్ణ మాట్లాడుతూ అనుమానాస్పద ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు చెప్పరాదని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ కొండపనాయుడు, పరిశ్రమ ఉద్యోగులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు

గూడూరు, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు చేపడుతామని ఏఎంవీఐ శాంతి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్లు ధరించడంతో పాటు సరైన ధృవీకరణ పత్రాలు ఉంచుకోవాలన్నారు. అధిక వేగంతో వాహనాలను నడిపినా, నిబంధనలు ఉల్లంఘించినా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యంతో
రైతులకు మెరుగైన సేవలందించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఏ నాగర్జున సాగర్

వెంకటగిరి టౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): వృత్తి నైపుణ్యంతో రైతులకు రైతులకు మెరుగైన సేవలందించాలని ఏడీఏ నాగర్జున సాగర్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానుగుణంగా మారుతున్న నూతన సాగు పద్ధతులు ఎప్పటికప్పుడు తెలుసుకుని రైతుల అభివృద్ధికి సలహాలు ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ట్రైనింగ్ కోఆర్డినేటర్ భాస్కరయ్య మాట్లాడుతూ రబీ వరిలో చేపట్టవలసిన ఎరువులు, నీటి యాజమాన్యం గురించి వివరించారు. సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు నేల సారాన్ని కాపాడుతాయన్నారు.

అంకమ్మ ఆలయంలో సహస్రదీపాలంకరణ

కోట, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): కోట పట్టణం శ్యామసుందర పురంలోని గ్రామదేవత అంకమ్మ ఆలయంలో శుక్రవారం సహస్ర దీపాలంకరణ జరిగింది. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధానార్చకుడు సునీల్‌స్వామి ఆధ్వర్యంలో మహిళలు దీపాలు వెలిగించారు.

అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ



ధ్వజస్థంభం స్థాపన కార్యక్రమంలో భక్తులు

గూడూరు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక కాశీ లేఅవుట్‌లో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. వేకువ జామున స్వామివారిని మేల్కొలిపారు. ఆలయ శుద్ధి, అభిషేకం, యంత్ర శిఖర, బింబ ప్రతిష్ఠ, యాగశాల ప్రధాన కలశ పూజలు, ప్రతిష్ఠ హోమం, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాకుంభాభిషేకం, ప్రాణ ప్రతిష్ఠ పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆటోను ఢీకొని మోటరు సైక్లిస్టు మృతి

చిల్లకూరు, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూదనం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటరు సైక్లిస్టు మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు... ఓజిలి మండలం పెద్దపరియా గ్రామానికి చెందిన వెంకటరమణ(48) గూడూరు వైపు మోటరు సైకిల్‌పై వెళ్తుండగా బూదనం సమీపంలో అదుపుతప్పి ముందు వెళుతున్న ఆటోను ఢీకొన్నాడు. ఈప్రమాదంలో వెంకటరమణ అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

పెళ్లకూరు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెన్నేపల్లి సమీపంలో 71వ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం మేరకు.... నెల్లూరుకు చెందిన పాలిచెర్ల సౌందర్యకు కాలు విరగడంతో చిత్తూరు జిల్లా విరుపాక్షపురంలో శస్త్ర చికిత్స చేయించుకుని కారులో తిరుగు ప్రయాణమయ్యారు. పెన్నేపల్లి వద్దకు వచ్చే సరికి ముందు వెళ్తున్న లారీని అధిగమించబోయి అదే లారీ వెనుక భాగంలో కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ హేమంత్‌తో పాటు సాత్విక్, సౌందర్య గాయపడ్డారు. క్షతగాత్రులను నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఎస్ఐ నాగరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



సైన్స్ ప్రదర్శనలను తిలకిస్తున్న కళాశాల సిబ్బంది

గూడూరు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సైన్స్‌పట్ల అవగాహన పెంచుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ అన్నారు. శుక్రవారం కళాశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని నూతన ఆవిష్కరణలు చేపట్టే దిశగా ఎదగాలన్నారు. కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా విద్యార్థుల్లోని మేధాశక్తిని వెలికి తీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్‌లు దోహదపడుతాయన్నారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన పలు నమూనాలను తిలకించారు. ప్రిన్సిపాల్ రవిప్రసాద్, విశ్వక్సేనారెడ్డి, నీరజ, కొండారెడ్డి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

యూరియా కోసం...



బుచ్చినాయుడుకండ్రిగ పట్టణంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణంలో యూరియా ఉండటంతో రైతులు శుక్రవారం ఎగబడ్డారు. మండల కేంద్రంలో ఉన్న ఐదు ఎరువుల దుకాణాల్లో ఎక్కడా యూరియా లేకపోవడంతో వరదయ్యపాళెం మండలం నుంచి కూడా రైతులు చేరుకోవడంతో రద్దీ నెలకొంది. రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా యూనియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

- బుచ్చినాయుడుకండ్రిగ, ఆంధ్రజ్యోతి

రేషన్ బియ్యం స్వాధీనం: మూడు వాహనాల సీజ్



పట్టుకున్న రేషన్ బియ్యం సహా వాహనాలతో పోలీసులు

బుచ్చినాయడుకండ్రిగ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేణు గోపాలపురంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తిమ్మయ్య తెలిపారు. రేషన్ బియ్యాన్ని తహసీల్దార్ సుబ్రమణ్యంకు శుక్రవారం అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... వేణుగోపాలపురానికి చెందిన వంశీ, లోకేష్, మహేష్‌లు మినిలారీ, రెండు ఆటోల్లో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని సమాచారం రావడంతో గ్రామంలోని గంగమ్మ గుడి వద్ద మాటు వేశామన్నారు. అటుగా వచ్చిన వాహనాలను ఆపి తనిఖీ చేయగా 40 బస్తాలు బియ్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. రెండు ఆటోలు, మినీ లారీని, బియ్యాన్ని తరలిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. హెడ్‌కానిస్టేబుళ్లు నాగరాజు నాయుడు, హరి, కానిస్టేబుళ్లు ప్రభాకర్, వరముని, వీఆర్‌ఓ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సదస్సులో ప్రసంగిస్తున్న సైబర్ నిపుణుడు నరసింహారావు

సత్యవేడు, నవంబరు 8: ఆన్‌లైన్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ నిపుణుడు నరసింహా రావు తెలిపారు. సీఐ మురళి ఆధ్వర్యంలో స్థానిక బేరిశెట్టి కల్యాణ మండపంలో పట్టణంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ ప్రపంచాన్ని శాసిస్తున్న నేపథ్యంలో యువత తమ మొబైల్ ఫోన్లను అతి జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. ఫోన్లకు అపరచిత నెంబర్లనుంచి వచ్చే లింకులను టచ్ చేయరాదని, ముఖ్యంగా ఏపీకే ఫైల్స్, బ్యాంకింగ్ ఫైల్స్ ఓపెన్ చేయడం వల్ల వైరస్, స్పైవేర్ ఫోన్లలో దూరి పర్సనల్ డేటా హ్యాకర్స్ చేతికి చిక్కి ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు తమ మొబైల్ ఫోన్ల వాట్సాప్‌లకు ఇబ్బడి ముబ్బడిగా వచ్చే లింకులను టచ్ చేయకుండా ఉండాలని సూచించారు. సైబర్ క్రైం బారిన పడిన బాధితులు పోలీస్ అధికారులను సంప్రదించాలని సీఐ మురళి తెలిపారు

శ్రీసిటీలో...

జిల్లా పోలీసు శాఖ, సైబర్ నేర విభాగం, శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పరిశ్రమల ఐటీ, మానవ వనరుల మేనేజర్లకు శుక్రవారం శ్రీసిటీలో డీఎస్పీ వైదేశ్వరరావు ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ రకాల సైబర్ నేరాలు, బెదిరింపులు, నివారణ చర్యలు, ఇతర అంశాలపై హైదరాబాద్‌కు చెందిన సైబర్ సెక్యూరిటీ నిపుణుడు ఐఎల్ నరసింహారావు వివరణాత్మక ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా 'ర్యాన్సమ్ వేర్' వంటి సైబర్ అటాక్‌ల గురించి వివరిస్తూ, కార్పొరేట్ డిజిటల్ ఆస్తులే లక్ష్యంగా దీనిని ఉపయోగిస్తూ కంపెనీలు, వ్యక్తుల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తారని తెలిపారు. సైబర్ నేరాలకు సంబంధించిన కొన్ని కేస్ స్టడీలపై ఆయన చర్చించారు. ఈసదస్సులో సీఐ శ్రీనివాసులు, శ్రీసిటీ సెక్యూరిటీ విజిలెన్స్ అధికారి రమేష్, వివిధ పరిశ్రమలకు చెందిన హెచ్‌ఆర్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి



నిరసన తెలుపుతున్న వీవోఏల సంఘం

శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): వెలుగు శాఖలో పని చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ అనుబంధ వీవోఏల ఉద్యోగ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం వెలుగు వీవోఏలు నిరసన తెలిపారు. సంఘం జిల్లా నాయకుడు వేణు మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడేళ్ల కాల పరిమితి జీవోను రద్దు చేయాలన్నారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా 28వేలమంది వీవోఏల జీవితాలు రోడ్డు పడుతాయన్నారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాలను విడుదల చేయాలని కోరారు. ఇప్పటికే తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దారు మధుసూదన రావుకు వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, పలువురు వీవోఏలు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సౌభాగ్యం

ఏర్పేడు, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఎంపీడీవో సౌభాగ్యం చెప్పారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై, బాల్య వివాహాల నిర్మూలనపై, గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, బెల్ట్‌షాపులను అరి కట్టడంపై శుక్రవారం రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... ఎక్కడ ఏ అఘాయిత్యం జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ప్రేమలత, సీఐ జయచంద్ర, ఇతర మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన



శ్రీకాళహస్తీశ్వరాలయంలోని బ్రహ్మగుడి వద్ద కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా విజయవాడకు చెందిన విశ్వనాథ్ అకాడమీ కళాకారుల నృత్య ప్రదర్శన అలరించింది. పలు శివనామ కీర్తనలకు వారు నృత్య ప్రదర్శన చేశారు. అనంతరం వారికి ఆలయ అధికారులు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

- శ్రీకాళహస్తి, ఆంధ్రజ్యోతి

దక్షిణ కాళికాదేవికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేడాంలో కొలువై ఉన్న దక్షిణ కాళికా దేవికి శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం రాహుకాలంలో అర్చకులు మూలమూర్తిని పూజాద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం నిమ్మకాయలు, పూలమాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

ఉపాధి హామీ పనుల్లో రూ. 1,65,153 అవినీతి

సామాజిక తనిఖీలో బట్టబయలు

ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్ల సస్పెన్షన్



సత్యవేడులో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

సత్యవేడు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో చేతివాటం ప్రదర్శించిన ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేస్తూ జిల్లా ఉపాధి హామీ పీడీ శ్రీనివాస ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సత్యవేడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన, ఏపీవో కృష్ణయ్య పర్యవేక్షణలో ఉపాధి హామీ పథకం 17వ విడత సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదిక నిర్వహించారు. 2023 - 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలోని 28 పంచాయతీల్లో పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల్లో 554 పనులను చేపట్టారు. ఇందుకు గాను రూ.14.26 కోట్లను వేతనం, సామగ్రి కింద చెల్లింపులు జరిగాయి. ఎస్ఆర్‌పీ వెంకయ్య ఆధ్వర్యంలో గత పది రోజులుగా గ్రామాల్లో పర్యటించి, విచారణ చేపట్టిన సామాజిక తనిఖీ బృందం ప్రజా వేదికలో నివేదికను సమర్పించింది. ఈ నేప థ్యంలో రూ.1,65,153 దుర్వినియోగమైనట్లు తనిఖీ బృందం గుర్తించింది. ఇందులో పనులకు సంబంధించి ఫొటోలు లేకపోవడం, మస్టర్లలో ఉన్న కొలతలకు, వాస్తవ కొలతలకు వ్యత్యాసం ఉండడం, పని ప్రదేశాల్లో నామ ఫలకాలు లేకపోవడం వంటి వాటికి సంబంధించి రూ. 1,07,501 రికవరీతో పాటు రూ.54 వేలు జరిమానా విధిస్తూ పీడీ ఆదేశించారు. అదే విధంగా ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో సైతం జరిగిన అవకతకలకు సంబంధించి రూ.3652 రికవరీకి ఆదేశించారు. ఈ క్రమంలో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు ఉపాధి పనులు కల్పించి, బిల్లులు చెల్లించిన పీవీపురం ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయను సస్పెండ్ చేస్తూ రూ.43 వేలు రికవరీకి పీడీ ఆదేశించారు. అదే విధంగా గర్భిణులు, బాలింతలకు పనులు కల్పించినట్లు అవతవ కలకు పాల్పడిన శిరుణంబూదూరు ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్‌ను సస్పెండ్ చేశారు. ఏపీడీ ప్రేమ్‌కుమార్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాను ప్రకాష్, ఉపాధి హామీ ఇంజనీరింగ్ అసి స్టెంట్ సుమలత, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఈవో తదితరులు- గంగమ్మకు అభిషేకం - కలశాలను తీసుకువస్తున్న అర్చకులు - కుంభాభిషేక పూజలు

శాస్త్రోక్తంగా ఏడు గంగమ్మల ఆలయ మహాకుంభాభిషేకం

శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ముత్యాలమ్మ గుడివీధిలో కొలువై ఉన్న ఏడుగంగమ్మల ఆలయ మహాకుంభాభిషేకం ఆగమోక్తంగా జరిగింది. అందులో భాగంగా అమ్మవారికి శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. అదే విధంగా ఆలయ గోపురాలను కలశ జలాలతో అభిషేకించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వారిపై కుంభాభిషేక జలాలను సంప్రోక్షించారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కంటి ఆలయ ఈవో బాపిరెడ్డి, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి, ఆలయ అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శుక్రవార ఉత్సవం



శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్ర జ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి విశేష ఉత్సవం నిర్వహించారు. అలంకార మండపంలో జ్ఞానప్రసూనాంబిక అమ్మవారి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రాకారంగా ప్రదక్షిణ చేసి తిరిగి కొలువు తీర్చారు.

కనకదుర్గమ్మకు విశేష పూజలు



శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ముక్కంటి ఆలయానికి అనుబంధంగా కనకాచలంపై కొలువై ఉన్న కనకదుర్గమ్మకు శుక్రవారం సందర్భంగా రాహుకాలంలో విశేష అభిషేకాలు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి దీపారాధన చేశారు. అలాగే సామూహిక లలితా సహస్ర నామం పఠించారు.

పనబాక లక్ష్మికి సన్మానం



శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మిని తిరుపతి పార్లమెంటు తెలుగురైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు సన్మానించారు. తిరుమలలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శ్రీకాళహస్తీశ్వరస్వామి ప్రసాదాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు గోగినేని సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు సభ్యుడికి సన్మానం



శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి టీటీడీ పాలకమండలి సభ్యుడు కోటేశ్వరబాబు శుక్రవారం వచ్చారు. ఆయనకు ప్రముఖుడు కన్నలి ప్రతాప్‌రెడ్డి ఆలయ అధికారులతో కలిసి స్వాగతం పలికారు. స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు, స్వామి అమ్మవార్ల జ్ఞాపిక అందజేశారు.

ప్రతి రైతుకూ రాయితీ విత్తనాలు: ఆదిమూలం



విత్తనాల పంపిణీలో ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): సబ్సిడీ వేరుశనగ విత్తనాలు, మినుములు ప్రతి రైతుకు అందిస్తానని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. శుక్రవారం పిచ్చాటూరు రైతు సేవా కేంద్రం వద్ద విత్తనాల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాయితీపై అందిస్తున్న విత్తనాలను దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పొలంబడి కార్యక్రమాన్ని ఉపయోగించుకుని పంటల సాగు, ఎరువుల వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ఇళంగోవన్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు సుమాంజలి, నాయకులు జయచంద్రనాయుడు, వాసురెడ్డి, రామచంద్రరాజు, మణికంఠ, ఢిల్లీ, ప్రకాష్‌నాయుడు, వ్యవసాయ అధికారి సంజీవరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబారీపై ఆది దంపతుల పురవిహారం

శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడికి శుక్రవారం అంబారి ఉత్సవం జరిగింది. మొదట ఆలయ అలంకార మండపం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేష అభిషేకాలు నిర్వహించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాలు నడుమ స్వామిఅమ్మవార్లు అంబారి వాహనాన్ని అధిష్ఠించి పురవిహారం చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. చెంబేడువాసి ఆబాక రంగనాయకమ్మ ఉభయదాతగా వ్యవహరించారు.



పురవీధుల్లో ఊరేగుతున్న స్వామి అమ్మవార్లు

వైభవంగా పద్మావతి అమ్మవారి ఊయలసేవ



నారాయణవనం, నవంబర్ 8: పట్టణంలో కొలువై ఉన్న కల్యాణ వెంకన్న ఆలయంలో పద్మావతి అమ్మవారి ఊంజల సేవను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. స్వామిఅమ్మవార్లకు శుక్రవారం సందర్భంగా ఉదయం నిత్యకైంకర్యాలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని పట్టువస్త్రాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి, వేద పండితుల మంత్రోచ్చారణతో ఊంజల సేవ నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, శ్రీనివాస రాఘవ భట్టాచార్య ఆలయాధికారి నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోండి



మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీనివాస నాయక్

శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస నాయక్ అన్నారు. న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ధర్మరాజులు గుడి ఎదురుగా బీసీ హాస్టల్‌లో చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ.... బాల్యవివాహాలపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే పిల్లలు, మహిళల అక్రమ రవాణా జరుగుతోందని దీనిపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపోరును జయప్రదం చేయండి

శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఎం చేపడుతున్న ప్రజాపోరు ధర్నాను జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి పిలుపునిచ్చారు. పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శుక్రవారం ప్రజాపోరు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యుత్ ట్రూఅప్ చార్జీల రద్దు, ఉచిత ఇసుక పాలసీ అమలు, ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ, జమిలి ఎన్నికల రద్దుపై ప్రజాపోరును జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, వెంకటేష్, గురునాథం, అన్వర్‌బాషా, భారతి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని తిరుపతి రూరల్ ఈఈ వాసురెడ్డి తెలిపారు. 33/11 కేవీ సబ్‌స్టేషన్, 11 కేవీ లైన్ల నెలవారీ మరమ్మతులు చేస్తున్న కారణంగా ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు శ్రీకాళహస్తి పట్టణం, మండలం , కేవీబీపురం, బుచ్చినాయుడుకండ్రిగ, తొట్టంబేడు, ఏర్పేడు మండలాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పిచ్చాటూరులో...

పిచ్చాటూరు: సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 9న శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 11కేవీ విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా సరఫరా ఉండదని సబ్ ఇంజనీర్ రవి తెలిపారు.

15 వరకు తపాలా శాఖ ప్రత్యేక శిబిరాలు

నారాయణవనం, నవంబర్ 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి సచివాలయం పరిధిలో ఐపీపీబీ ఖాతాలు తెరిచేందుకు, ఎన్పీసీఐ యాక్టివేషన్ కోసం 15వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు పుత్తూరు సబ్ డివిజన్ తపాలా ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వ సామాజిక ప్రయోజనాలు పొందేందుకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) లబ్ధిదారుల బ్యాంకు, తపాలా ఖాతాలకు తప్పనిసరిగా ఎన్పీసీఐ లింక్ కలిగి ఉండాలన్నారు. పుత్తూరు సబ్ డివిజన్ పరిధిలో 22,127 మంది తమ ఖాతాలకు ఎన్పీసీఐ మ్యాపింగ్, ఆధార్ అనుసంధానం కాలేదన్నారు. దీనికోసం తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పొన్నాలమ్మకు వెండి బిందె బహూకరణ



శ్రీకాళహస్తి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పానగల్‌లో కొలువై ఉన్న పొన్నాలమ్మ అమ్మవారికి ఏర్పేడు మండలం చిన్న అంజిమేడుకు చెందిన కందాటి రాధిక, కందాటి లావిత్‌కుమార్ రూ.2లక్షల విలువైన వెండి బిందెను శుక్రవారం అందజేశారు. ఆలయ చైర్మన్ పుదూరు లక్ష్మణరెడ్డి స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వారికి ఆలయ పూజారి జగదీష్ ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు

కేవీబీపురం, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవని విజిలెన్సు ఈఈ గంగాధరరెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని పలు హోటళ్లు, దుకాణాలు, బేకరీల్లో విద్యుత్ వినియోగాన్ని పరిశీలించారు. అలాగే మీటర్లను తనిఖీ చేశారు. దీంతో కొంతమంది బయట ఒక మీటరు, లోపల ఒక మీటరు వినియోగిస్తున్నట్లు ఆయన దృష్టికి వచ్చింది. వీరిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, SHEK MAHBUB BASHA (Old Name), R/of 3-269-B3, Rama Rao Colony, Madanapalle - 517325, Annamayya Dt, AP. I have changed my name as SHAIK MAHABOOB BASHA (New Name).
AJT - 4474

CHANGE OF NAME
I, N NAGARAJA (Old Name) R/of 2-248, Ediga Palli, Bodevari Palli, Chintamakula Palli, Punganur - 517247, Chittoor Dist, AP. I have changed my name as JANGAM NAGARAJA (New Name).
AJT - 4475

CHANGE OF NAME
I, Prodduturu Thasleem W/o Shaik Mohammad Thaheer Being a Parent Of Shaik Zoya Mehak (Old Name) R/o: 6-25, Railway Gate Street, Pileru, Annamayya Dt, A.P. Do Here By Declared I Have Changed My Children Name As Shaik Afra Tahir (New Name) S/o Shaik Mohammad Thaheer
AJT - 4477

WANTED
Urgent requirement Telecallers (Female Only) Sales Manager & Sales Executives & CRM for OSM Electrical Vehicles Three Wheeler, Four Wheeler Showroom, Tirupati. Cell : 91827 72077
AJT - 4470

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రదించు 7382114647
AJA- 198462

PLOT FOR SALE
New Venture Launched near TIRUPATI IIT & IISER (Yerpedu) Spot registration with final approval & 36 months Emi: 88015 01376
AJT-4465

TAKE OVER
బ్యాంకు, ప్రైవేట్ సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారం మా డబ్బుతో విడిపించి ఇతర సంస్థలో తాకట్టు పెట్టబడును సంప్రదించండి. 89199 62254
AJT - 4461

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి